మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 100 మంగళవారం 23 - 09 - 2025 పేజీలు: 8 వెల: 4

## జగన్ నాటకాలకు దేవుడే శిక్ష వేశాడు



3లో..



### ఎయిరిండియా విమానంలో

# కలకలం

**- కాక్‌పిట్ డోర్ తెరిచేందుకు ప్రయత్నించిన ప్రయాణికుడు**

మన గళం, న్యూఢిల్లీ : బెంగళూరు నుంచి వారణాసికి వెళుతున్న ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో సోమవారం తీవ్ర కలకలం రేగింది. ఒక ప్రయాణికుడు గాల్లో ప్రయాణిస్తున్న విమానంలో కాక్‌పిట్ డోర్‌ను తెరిచేందుకు ప్రయత్నించడంతో తోటి ప్రయాణికులు, సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే అప్రమత్తమైన విమాన సిబ్బంది అతడిని అడ్డుకున్నారు. అయితే, విచారణలో అసలు విషయం తెలిసి అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఐఎక్స్-1086 విమానంలో

2 లో..

## చిన్నమ్మవారిశాలలో ప్రత్యేక పూజలు



మన గళం,కర్నూలు పాతబస్తీ : నగరంలోని కుల బజార్ నందు ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి (చిన్న అమ్మవారి శాల) ఆలయంలో ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రి వేడుకల లో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, ఆయన సతీమణి శ్రీమతి టీజీ రాజ్యలక్ష్మి, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సతీమణి శ్రీమతి టీజీ శిల్పా భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవి శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో జరిగిన కుంకుమార్చన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వేద పండితుల నుంచి ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ నగరంలో దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.



## అర్జీదారులతో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సహపంక్తి భోజనం

మన గళం,నంద్యాల కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో పాల్గొన్న అర్జీదారులతో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.రాజకుమారి కలిసి భోజనం చేశారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల కోసం శ్రీ కాశిరెడ్డి నాయన సత్రం ఓంకారం వారి ఆధ్వర్యంలో అందజేసే ఉచిత భోజన కార్యక్రమంలో అర్జీదారులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. అర్జీదారులతో భోజనం చేస్తూ వారి సమస్యలను నేరుగా విని స్పందించిన కలెక్టర్, అధికార యంత్రాంగం-ప్రజల మధ్య దూరాన్ని తగ్గించడం ద్వారా సేవా దృక్పథం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా

2 లో..

## పర్వతారోహకుడికి ఘన..సన్మానం



(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : పర్వతారోహకుడికి ఘన సన్మానం జరిగింది. సోమవారం నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఆ కాలనీలోని హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ లో ఉన్న సుమన్ టీవీ కార్యాలయంలో ఆ టీవీ కర్నూలు,నంద్యాల ఉమ్మడి జిల్లాలు,మహబూబ్ నగర్ జిల్లాల ఫ్రాంఛైజీ పార్ట్ నర్, ఏ.పి. ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర పర్వతారోహకుడు జి.సురేష్ బాబు కు శాలువా కప్పి,సత్కరించారు. భవిష్యత్తులో పర్వతారోహకుడిగా జి.సురేష్ బాబు మరెన్నో విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో సుమన్ టీవీ కర్నూలు,నంద్యాల ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్ ఎన్.జి.కిరణ్,సీనియర్ కరెస్పాండెంట్ యస్.బి.నందకిషోర్,సుమన్ టీవీ రిపోర్టర్ కిషోర్,తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా నూతన కలెక్టర్ ని కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

(మన గళం,కర్నూలు కలెక్టరేట్) : జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్.ఏ.సిరిని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ కార్యాలయంలో ఆమెను కలిసి రాజ్యాంగ పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఎంపీ జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల పై కలెక్టర్ తో చర్చించారు.

### ప్రధాని మోదీకి

# క్షీరాభిషేకం



**- జీఎస్టీ నిబంధనల సడలింపుతో ప్రజలకెంతో ప్రయోజనం**

**- ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర**

(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం జరిగింది. నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లోని హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ వద్ద సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ జీఎస్టీ నిబంధనలను సడలించి దేశ వాసులకు విశేష ప్రయోజనాలు అంది వచ్చేలా ప్రధాని మోదీ చర్యలు తీసుకున్నారన్నారు. ఈ నిబంధనల సడలింపుతో జీఎస్టీ తగ్గింపుతో పలు రకాల ప్రయోజనకర వస్తువులను దేశ వాసులు కొనుగోలు చేసే అవకాశముందన్నారు. జీఎస్టీ నిబంధనల సడలింపుతో ఓ నూతన అధ్యాయానికి ప్రధాని మోదీ, మంత్రి నిర్మలా సీతారామన్ లు శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో భాజపా కోశాధికారి లోకేష్, నాయకులు సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, న్యాయవాది కోటి యాదవ్ తదితరులు మాట్లాడారు. అనంతరం భారత్ మాతా కీ జై, జై మోదీ..జై జై మోదీ అంటూ వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

### మాదక ద్రవ్యాలను వాడితే ప్రజాప్రతినిధులను,

# ప్రభుత్వోద్యోగులను తొలగించాలి

**- బిజెవైఎం ఆధ్వర్యంలో నగరంలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహనా ర్యాలీ**

**- శత్రువులతో పోరాటం కన్నా మాదకద్రవ్యాలపై పోరాటమే కష్టం**

**- రాజ్యసభ మాజీ సభ్యుడు టీ.జీ.వెంకటేష్**





(మన గళం,కర్నూలు రాజవిహార్) : మత్తు పదార్థాలను వ్యతిరేకిస్తూ కర్నూలు లో బీజేవైయం ఆధ్వర్యంలో సేవ పక్వాడ్ కార్యక్రమం జరిగింది. ఈ ర్యాలీ ని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ. వెంకటేష్ ప్రారంభించారు. రాజ్ విహార్ కూడలి నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ఈర్యాలీ కొనసాగింది. ఈకార్యక్రమంలో టీజీ. వెంకటేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. మద్యం, సిగరెట్లు తాగకూడదని ప్రభుత్వం చట్టం చేసి వాటిపైన వాడకూడదని ప్రచారం చేస్తుందని అలాంటి మరకద్రవ్యాలు వాడితే ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ ఉద్యోగులను తొలగించాలని టీజీ. వెంకటేష్ తెలిపారు. శత్రువులతో పోరాటం చేయడం కన్న మరకద్రవ్యాలపై పోరాటం చేయడం కష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర, బీజేవైయం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్. వినూషా రెడ్డి తదితరులు మాట్లాడు తూ మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా తమ పార్టీ ఉద్యమిస్తుందన్నారు. యువతలో అవగాహన పెంపొందించేందుకే ఇలాంటి ర్యాలీలు నిర్వహిస్తున్నా మని, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేసి,యువతలో అవగాహన పెంపొందిస్తా మన్నారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు, కేశవ్ రామ్ చౌదరి ,నేతలు గీతా మాధురి, తదితరులు పాల్గొన్నారు.



**మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ**

మన గళం,కర్నూలు సిటి : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి జన్మదిన వేడుకల్లో భాగంగా సేవా పక్వాడ్ పేరుతో జరుగుతున్నటువంటి కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ వ్యతిరేకంగా మారకద్రవ్యాల మహ మ్మారిని తరిమికొట్టాలని నరేంద్ర మోడీ ఇచ్చిన టువంటి పిలుపుమేరకు కర్నూలు జిల్లా బీజేవైఎం



2 లో..

### టూటౌన్ సీ.ఐ.నాగరాజ రావుకు

# ఘన సన్మానం



(మన గళం,కర్నూలు క్రైం) : నగరంలో సోమవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీ.ఐ.నాగరాజా రావుకు ఘన సన్మానం జరిగింది. నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లో

2 లో..

## ఎయిరిండియా విమానంలో కలకలం




ప్రయాణిస్తున్న వ్యక్తికి విమాన ప్రయాణం ఇదే మొదటిసారి. ప్రయాణ సమయంలో అతను పొరపాటున టాయిలెట్ కోసం వెతుకుతూ కాక్‌పిట్ డోర్ వద్దకు చేరుకున్నాడు. దానిని టాయిలెట్ డోర్‌గా భావించి తెరవడానికి ప్రయత్నించాడు. సిబ్బంది వెంటనే స్పందించి అది కాక్‌పిట్ అని, అందులోకి ప్రవేశం లేదని సున్నితంగా తెలియజేశారు. దీంతో అతను తన సీటులో కూర్చున్నాడు. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని, ఈ ఘటనలో ఎలాంటి భద్రతాపరమైన ముప్పు వాటిల్లలేదని పేర్కొంది. విమానం వారణాసిలో ల్యాండ్ అయిన వెంటనే, ఆ ప్రయాణికుడిని నిబంధనల ప్రకారం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) అధికారులకు అప్పగించామని, ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ జరుగుతోందని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి తెలిపారు. మరోవైపు, ఆ ప్రయాణికుడు కాక్‌పిట్ డోర్‌కు సరైన పాస్‌కోడ్‌ను ఎంటర్ చేశాడని, హైజాక్ చేసే ప్రయత్నమేమోనన్న అనుమానంతో పైలట్ అడ్డుకున్నాడని కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ఈ విషయంపై అధికారిక ధృవీకరణ ఇంకా లభించలేదు.

## టూటౌన్ సీ.ఐ.నాగరాజ రావుకు ఘన సన్మానం

ఉన్న సుమన్ టీవీ స్టూడియో లో ఈ కార్యక్రమం జరిగింది. సుమన్ టీవీ స్టూడియోను సీ.ఐ.నాగరాజా రావు సందర్శించారు. ఆయనకు సుమన్ టీవీ కర్నూలు,నంద్యాల ఉమ్మడి జిల్లాలు,మహబూబ్ నగర్ జిల్లాల ఫ్రాంఛైసీ పార్ట్ నర్, ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర స్వాగతం పలికారు. అనంతరం సీ.ఐ.కు శాలువా కప్పి,మెమెంటో అందజేసి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీ.ఐ.మాట్లాడుతూ సుమన్ టీవీ ఫ్రాంఛైసీని విజయవంతంగా నిర్వహిస్తున్నారంటూ ఫ్రాంఛైసీ పార్ట్ నర్ నగరూరు రాఘవేంద్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు,నంద్యాల ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్ ఎన్.జి.కిరణ్,సీనియర్ కరెస్పాండెంట్ యస్.బి.నందకిషోర్,రిపోర్టర్ కిషోర్,కెమెరామెన్లు నాగబాబు,వికాస్ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులు కాలరాస్తున్నారు : బొత్స

**– ప్రభుత్వ వైఖరికి నిరసనగా మండలి నుంచి వాకౌట్ చేసినట్లు వెల్లడి**



మన గళం, అమరావతి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రంగా విమర్శించారు. కార్మికుల పని గంటలను 8 నుంచి 12 గంటలకు పెంచుతూ ప్రభుత్వం బిల్లు తీసుకొచ్చిందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడిన ఆయన, ఎన్నో ఏళ్ల పోరాటంతో కార్మికులు సాధించుకున్న హక్కులను హరించేలా ఈ బిల్లు ఉందని దుయ్యబట్టారు. ఇంత హడావుడిగా ఈ బిల్లును ఎందుకు ప్రవేశపెట్టాల్సి వచ్చిందని బొత్స ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ బిల్లులో మహిళా కార్మికుల భద్రతకు సంబంధించి కూడా ఎలాంటి స్పష్టత లేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా తాము సభ నుంచి వాకౌట్ చేసినట్లు తెలిపారు.

అదేవిధంగా, జీఎస్టీ అంశంపై చర్చ సందర్భంగా తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని బొత్స ఆవేదన వ్యక్తం చేశారు. "చపాతీ, రోటీపై జీఎస్టీ లేదంటున్నారు. మరి ఇడ్లీ, దోశపై పన్ను ఉందా? లేదా? అని అడిగితే ప్రభుత్వం నుంచి సమాధానం లేదు. ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేస్తే 18 శాతం అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ విషయంపై జీఎస్టీ కౌన్సిల్‌లో మాట్లాడాలని సూచించినా పట్టించుకోలేదు" అని ఆయన విమర్శించారు. చేనేత కార్మికులకు అవసరమైన ముడి సరుకులపై జీఎస్టీని తొలగించమని కోరినా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన నోట్‌ను చదివి వెళ్లిపోవాలన్నట్లుగా వారి వైఖరి ఉందని బొత్స సత్యనారాయణ ఆరోపించారు.

## ముక్కుకి క్లిప్.. నోటికి ప్లాస్టర్‌తో యువతి సూసైడ్



మన గళం, గుంటూరు జిల్లా అశోక్‌నగర్‌లో విద్యార్థిని అనుమానాస్పద రీతిలో మృతి చెందడం కలకలం రేపుతోంది.. ఏలూరుకు చెందిన కావ్య ముక్కుకి క్లిప్ పెట్టి.., నోటికి ప్లాస్టర్ వేసుకుని సూసైడ్ చేసుకుంది. అశోక్‌నగర్‌లోని లేడీస్ హాస్టల్‌లో ఆదివారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. కావ్య నిన్న రాత్రి చివరిసారిగా తల్లిదండ్రులకు ఫోన్ చేసి మాట్లాడింది. అయితే, తన కుమార్తె ఆత్మహత్య చేసుకుందనే విషయంపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. శ్రావ్య కాలేజ్ లో ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతోంది. ఈ క్రమంలోనే.. ఆమె బలవన్మరణానికి పాల్పడటం చర్చనీయాంశంగా మారింది.. ఇదిలాఉంటే.. కావ్యది ఆత్మహత్యేనని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. కావ్య ఆత్మహత్యకు కారణం ఏంటన్న దానిపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.. ఇంజనీరింగ్ విద్యార్థిని శ్రావ్య ఆత్మహత్య ఘటనపై విచారణ చేస్తున్నామని.. పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రూమ్మేట్‌తో తనకు ఆత్మహత్య చేసుకోవాలని ఉందని శ్రావ్య చెప్పినట్లు విచారణలో తేలిందన్నారు.

## అర్జీదారులతో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సహపంక్తి భోజనం

తెలుసుకోవడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమని ఆమె తెలిపారు. అర్జీదారులతో కలసి భోజనం చేయడం ద్వారా అధికార యంత్రాంగం మరియు ప్రజల మధ్య దూరాన్ని తగ్గించడం లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రజలతో భోజనం పంచుకోవడం ద్వారా వారి మనసులోని మాటలు నేరుగా వినే అవకాశం కలుగుతుంది. ఇది ప్రజా సేవలో పారదర్శకతను మరింత బలపరుస్తుంది" అని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా బేతంచెర్ల మండలం, ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన మధుశేఖర్ గౌడ్ సర్వే నెంబరులో 961/బి2లో పాత ఆర్ఎస్ ప్రకారం 7.62 ఎకరాల భూమిని గత నాలుగు తరాలుగా సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నానని, అయితే తన పొలం వెనుక ఉన్న వారు వారి పొలంలోకి వెళ్ళడానికి మా పొలంలో సదరు కొంత భాగాన్ని రాస్తగా మార్చి వినియోగించుకోవడం జరుగుతోందన్నారు. సంబంధిత పొలం రస్తా కోర్టులో ఉందని, సదరు కోర్టు తీర్పు ఇచ్చే వరకు మీ పొలంలో వారు తిరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటాం కలెక్టర్ తెలిపారు. సంబంధిత వ్యక్తుల పొలాలను స్వయంగా పరిశీలించి వెనుక ఉన్నవారు పొలంలోకి వెళ్లేలా ప్రత్యామ్నాయ మార్గం చూపించేలా చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత కుటుంబంలోని వ్యక్తులతో కలిసి భోజనం చేస్తూ చిన్నారులను కలెక్టర్ అప్యాయంగా పలకరించారు. భవిష్యత్తులో ఏం అవ్వాలనుకుంటున్నారు అని అడగగా వారు వైద్య విద్యను అభ్యసించి డాక్టర్ అవ్వాలనుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అందుకు అనుగుణంగా చిన్నారులకు మెరుగైన విద్యను అందించాలని కలెక్టర్ కుటుంబ సభ్యులకు సూచించారు.

## మాదక ద్రవ్యాలను వాడితే ప్రజాప్రతినిధులను,ప్రభుత్వోద్యోగులను తొలగించాలి

ఆధ్వర్యంలో రాజ్ విహార్ సెంటర్లోని అంబేద్కర్ భవన్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు మార్తాన్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ గారు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి గారు జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. దాదాపు 3,000 మంది విద్యార్థులు యొక్క ర్యాలీలో పాల్గొంటూ డ్రగ్స్ రహిత భారతదేశాన్ని నిర్మించాలని మాదకద్రవ్యాల మహమ్మారిని ఈ దేశం నుండి తరిమికొట్టాలని నినాదాలతో యువత ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు నషాముక్తభారత్ నిర్మాణానికై దేశంలోని యువత కదం తొక్కాలని డ్రగ్స్ రహిత భారతదేశాన్ని నిర్మించాలని ప్రపంచంలోనే అతి ఎక్కువ మంది యువత కలిగినటువంటి మన దేశంలో చాలామంది యువత మాదక ద్రవ్యాలకు డ్రగ్స్ కు అలవాటు పడుతూ వారి యొక్క జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని దేశంలో శత్రువులతో యుద్ధం చేయడం సులభమని కానీ ఈ దేశానికి బలమైనటువంటి యువతను టార్గెట్గా చేసుకొని శత్రుదేశాలు మత్తు పదార్థాల పేరుతో ఈ దేశం యొక్క యువతను పక్కదారి పట్టిస్తూ బలహీనత పరుస్తూ వారి జీవితాన్ని అంధకారం చేయడానికి దేశం యొక్క అభ్యున్నతి చెడగొట్టడానికి శత్రుదేశాలు చేస్తున్నటువంటి డ్రగ్స్ మాఫియా ను ఈ దేశం యువత తరిమికొట్టాలని డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని



అదేవిధంగా ప్రభుత్వం అనేక చట్టాలు తీసుకొచ్చింది ఎవరైనా కూడా సమాజంలో ఇక డ్రగ్స్ వాడుతున్న అమ్ముతున్న కూడా యువత వెంటనే దగ్గరలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయాలని డ్రగ్స్ వ్యసనం జీవితంలో ఒక్కసారి అలవాటైతే వ్యక్తి యొక్క జీవితం అంతమయ్యేంతవరకు వెంటాడుతూనే ఉంటుందని ఈ యొక్క డ్రగ్స్ మహమ్మారి నుంచి మన దేశంలో యువతను కాపాడడానికి మన ప్రియతమ నేత ప్రధాని నరేంద్ర మోడీ గారు మోడీ గారు నషముక్తభారత్ పేరుతో దేశవ్యాప్తంగా నమో యువ రన్ పేరుతో యువతను చైతన్యను తీసుకురావడానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభించారని దీన్ని దేశంలో ఉన్న యువత అందరూ కూడా ఆదర్శం గా తీసుకొని ప్రతి ఒక్క యువకుడ్ని యువతులను చైతన్య పరుస్తూ ఈ దేశంలో డ్రగ్స్ ను తరిమికొట్టాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామస్వామి కాశీ విశ్వనాథ్ మాధురి విశారెడ్డి మద్దిలేటి యాదవ్,ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర బీజేవైఎం నాయకులు కేశవరం భరత్ ప్రసాద్, ప్రశాంత్ లోకేష్ మహేంద్ర సూర్య అర్జున్ చిన్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ నాటకాలకు దేవుడే శిక్ష వేశాడు

**- టీటీడీ పరకామణి అక్రమాలపై సిట్ వేస్తున్నామన్న లోకేశ్**
**- వైసీపీ హయాంలో కేసును నీరుగార్చారని విమర్శ**
**- 106 కేసులను ఎదుర్కొని మెగా డీఎస్సీ విజయవంతం చేశామని వెల్లడి**

మన గళం, అమరావతి : తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి విభాగంలో జరిగిన అవకతవకలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ కేసును నీరుగార్చారని, అసలైన దొంగను అరెస్ట్ చేయకుండా కేవలం 41ఏ నోటీసులు ఇచ్చి వదిలేశారని ఆయన ఆరోపించారు. ఈరోజు అసెంబ్లీ ప్రాంగణంలో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన లోకేశ్.. జగన్ బృందం దేవుడి దగ్గర నాటకాలు ఆడటం వల్లే, ఆ దేవుడే వారికి తగిన శిక్ష వేశాడని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కేసులో మరిన్ని వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉందని, తిరుపతి కల్తీ నెయ్యి వ్యవహారంలోనూ కీలక ఆధారాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజా-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో అభివృద్ధి పనులు చేపడుతుంటే, వాటిని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ జగన్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని లోకేశ్ విమర్శించారు. సామాన్యులకు వేగంగా, మెరుగైన సేవలు అందించేందుకే వైద్య కళాశాలలు, విమానాశ్రయాలు, రోడ్ల నిర్మాణంలో పీపీపీ విధానాన్ని అనుసరిస్తున్నామని వివరించారు.



అధికారంలో ఉన్నప్పుడు ఏ పనీ చేయని జగన్, ఇప్పుడు తాము చేస్తుంటే అడ్డుకోవడం సరికాదన్నారు. తన అనుచరులకు ఇచ్చిన కాంట్రాక్టులు చేజారిపోతున్నాయనే కడుపుమంటతోనే జగన్ ఇలా ప్రవర్తిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అక్టోబరు నుంచి రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ స్పష్టం చేశారు. జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటర్ అందుబాటులోకి వస్తుందని, తాత్కాలికంగా దాని కార్యకలాపాలను విట్ యూనివర్సిటీ నుంచి నిర్వహిస్తామని తెలిపారు.

## ఇదొక విప్లవాత్మకమైన అడుగు

**– కొత్త జీఎస్టీ శ్లాబులపై స్పందించిన మాజీ సీఎం వైఎస్ జగన్**
**– పన్నుల వ్యవస్థలో ఇదొక విప్లవాత్మక పరిణామం ప్రశంస**
**– సామాన్య ప్రజానీకానికి ఎంతో మేలు జరుగుతుందని వ్యాఖ్య**
**– ప్రయోజనాలు తుది వినియోగదారులకు చేరాలని ఆశాభావం**
**– ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహం లభిస్తుందని వెల్లడి**

మన గళం, అమరావతి : దేశవ్యాప్తంగా నేటి నుంచి అమల్లోకి వచ్చిన కొత్త జీఎస్టీ (వస్తు, సేవల పన్ను) శ్లాబులపై ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. జీఎస్టీలో చేపట్టిన క్రమబద్ధీకరణను ఆయన స్వాగతించారు. సరళమైన, న్యాయమైన పన్నుల వ్యవస్థను రూపొందించే దిశగా ఇది ఒక విప్లవాత్మక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కొత్త విధానం వల్ల వస్తువులు, సేవలు ప్రతి పౌరుడికి మరింత సులభంగా, అందుబాటు ధరల్లో లభించేందుకు మార్గం సుగమం అవుతుందని జగన్ పేర్కొన్నారు. "జీఎస్టీ పునర్నిర్మాణం సరళమైన, న్యాయమైన పన్ను వ్యవస్థ వైపు ఒక విప్లవాత్మక అడుగు. వస్తువులు, సేవలను ప్రతి పౌరుడికి మరింత సరళంగా, సరసమైనదిగా మార్చడానికి ఈ చర్యలు ఎంతో తోడ్పడతాయి" అని ఆయన అన్నారు. అమలు ప్రక్రియలో తొలినాళ్లలో కొన్ని ఫిర్యాదులు, నిర్వహణలో లోపాలు ఉండవచ్చని అభిప్రాయపడుతూనే, ఇదొక నిరంతర ప్రక్రియ అని జగన్ తెలిపారు. అంతిమంగా దీని ప్రయోజనాలు సామాన్య వినియోగదారులకు కచ్చితంగా చేరుకుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ఇది కచ్చితంగా ఆర్థిక వ్యవస్థలో వినియోగానికి, మరింత పెట్టుబడులకు అవసరమైన ప్రోత్సాహాన్ని ఇస్తుంది" అని ఆయన తన పోస్టులో వివరించారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ముగిసిన విదేశీ పర్యటన




(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : తెదేపా వీర మహిళల విదేశీ పర్యటన ముగిసింది. నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లో ఉంటోన్న 46 వ వార్డు లోని 25,27వ బూత్ ఇంఛార్జ్ లైన రాజీ,సుజిత,శాంతిలు నాలుగు రోజుల పాటు బ్యాంకాక్,పటాయ,థాయ్ ల్యాండ్ దేశాల్లో పర్యటించారు. గత ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి టి.జి.భరత్ గెలుపునకు బూత్ ఇంఛార్జ్ లుగా వారు విశేష రీతిన శ్రమించిన నేపధ్యంలోనే ఈ పర్యటన జరిగింది. తమ విదేశీ పర్యటనకు అన్ని విధాలుగా సహకరించిన మంత్రి టి.జి.భరత్ కు వారు ధన్యవాదాలు తెలిపారు.




# కలెక్టర్ కు వినతిపత్రం

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖరీఫ్ లో అధిక వర్షాల వల్ల నష్టపోయిన పంటలన్నింటికీ ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సిరికి వినతి పత్రం అందింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి రైతు సంఘం సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు గారు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ లు మాట్లాడుతూ 2025 ఖరీఫ్లో ముందుగానే వర్షాలు రావడం వలన రైతులు ఉల్లి టమోటా ప్రతి మిర్చి వరి కంది కొర్ర సజ్జ మొక్కజొన్న వేరుశనగ తదితర పంటలు వేసుకోవడం జరిగిందని పంట చేతికి వచ్చిన టైంలో మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేక పంట పొలాల్లో రోడ్లమీద ఉల్లి టమోటా ను వదిలివేయడం జరిగింది ఈ విధంగా జరగడం వలన రైతులు పూర్తిగా తమ పంటను నష్టపోవలసి వచ్చింది అందువలన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20 నుండి 21 వరకు దాదాపు కర్నూలు జిల్లాలో 15 మండలాల్లో పంటల పరిశీలన కార్యక్రమం చేపట్టాం కూటమి ప్రభుత్వం క్వింటానికి 1200 రూపాయలు ప్రకారం కొనుగోలు చేసిన రైతులకు లాభం లేకుండా పోయిందని హెక్టారకు50 వేల రూపాయలు ప్రకారం నష్టపరిహారం ఇస్తామని చెప్పడం జరిగింది అయినా కూడా అది ఏమాత్రం సరిపోవడం లేదని పంటలకు పెట్టిన పెట్టుబడి ఖర్చు ఎకరాకు లక్ష రూపాయల వరకు అయ్యింది కాబట్టి ఎకరాకు 50 వేలు రూపాయల వరకు పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశాము అదేవిధంగా ఖరీఫ్లో వేసుకున్న పంటలు ప్రతి కంది ఆముదము సజ్జ కొర్ర రాగి మొక్కజొన్న తదితర పంటలకు కూడా నష్టపరిహారం ఎకరాకు 50 వేల రూపాయలు ప్రకారం ఇవ్వాలని చెప్పాము మార్కెట్లో పెట్టిన పెట్టుబడి ఖర్చులకు అనుగుణంగా గిట్టుబాటు ధరలు క్వింటానికి ఉల్లికి 3000 రూపాయలు ఉల్లి కేజీ 20 రూపాయలు ప్రతి పంటకు పదివేల రూపాయలు కంది పంటకు పదివేల రూపాయలు సజ్జ కొర్ర మొక్కజొన్న రాగి తదితర పంటలకు 4000 రూపాయలు వేరుశనగ పంట కు రూ.9 వేల గిట్టుబాటు ధరలు కల్పించేటట్లు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కి విన్నవించామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రజానాట్యమండలినాగరాజు కృష్ణ నాయక్ అన్వర్ పుల్లన్న భాష రబియా మాధవి తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య వెంటనే పరిష్కరించాలి

– డివైఎఫ్ఐ నేతల డిమాండ్




మన గళం,కర్నూలు కలెక్టరేట్ : మంచినీటి సమస్య వెంటనే పరిష్కరించాలనీ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర అబ్దుల్లా డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు డివైఎఫ్ఐ కర్నూలు మండల నాయకుడు అంజి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర అబ్దుల్లా మాట్లాడుతూ కర్నూలు మండలం ఉల్చాల గ్రామం కర్నూలు జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉంటుందని అన్నారు.

పదివేల జనాభా గల మేజర్ పంచాయితీ గ్రామమన్నారు. అలాంటి గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల పది రోజులు నుండి 15 రోజులకు ఒకసారి మంచినీళ్లు తాగాల్సిన పరిస్థితి ఉందన్నారు. గ్రామ చరిత్రలో ఇప్పటివరకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న భావాపురం గ్రామం నుండి మంచినీటి కోసం ప్రత్యేక పైప్లైన్ వేయలేదంటే ఆ గ్రామం పట్ల ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులకు ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. అలాగే వచ్చే నీటిని కూడా స్టోర్ చేసుకోవడానికి స్టోరేజ్ ట్యాంకులు లేవని గ్రామ ప్రజలు ఆందోళన చేయగా గత ప్రభుత్వంలో రెండు ట్యాంకులు నిర్మాణం చేశారని ఒకటి ప్రారంభిస్తే ఒకటి ఇంకా నిర్మాణ దశలోనే ఉందన్నారు. వెంటనే గ్రామానికి ప్రత్యేక పైప్లైన్ వెయ్యాలని నిర్మాణ దశలో ఉన్న వాటర్ స్టోరేజ్ ట్యాంక్ పూర్తి చేసి వాడుకలోకి తేవాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరికి వినతి పత్రం అందజేశారు కలెక్టర్ స్పందిస్తూ వెంటనే సంబంధిత అధికారులకు సమస్య పరిష్కరించాలని ఆదేశించగా 20 రోజుల్లోగా సమస్య పరిష్కారం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్ మండల నాయకులు హరి కిషన్ రెడ్డి రాము గోవర్ధన్ విశ్వ శ్రీను గ్రామ ప్రజలు ఇస్మాయిల్ భీమేష్ మద్దిలేటి కృష్ణ నాగన్న వంశీ రవి తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ కమిటీ సమావేశాలు నిర్వహించడం లేదు



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : జాతీయ ఆహార భద్రత చట్టం 2013 మరియు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ సెక్యూరిటీ రూల్స్ 2017 ప్రకారం విజిలెన్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్త కోరారు. సోమవారం ఉదయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా క్రమం తప్పకుండా ఆహార సలహా కమిటీ సమావేశాలు జరగకపోవడం వల్ల ఆహార భద్రత, నాణ్యత, పోషకాహారం సరఫరా మరియు ప్రభుత్వ పథకాల అమలులో ప్రజలకు అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు. దీనివల్ల సాధారణ వినియోగదాలపై ప్రతికూలంగా పడుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కన్స్యూమర్స్ క్లబ్స్ వినియోగదారుల సదస్సులు నిర్వహించాలని కానీ పేపర్లో మాత్రమే వినియోగదారుల క్లబ్స్ ఉన్నట్లు ఉన్నాయని, ఆచరణలో లేదు అని ఆయన తెలిపారు. దీనిపై అనేకమంది తమ దృష్టికి తీసుకుని రావడం జరిగిందని, పలువురు వినియోగదారుల ఉద్యమకారులు కూడా తమ దృష్టికి తీసుకురావడం జరిగింది అన్నారు. జిల్లా ఆహార కమిటీ సమావేశాలు యధావిధిగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఆదేశాలు ఇవ్వాలని పాఠశాలలో క్రమం తప్పకుండా వినియోగదారుల క్లబ్స్ సమావేశాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం మరియు వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసమే మీ దృష్టికి తీసుకుని వస్తున్నానని సహకరించాలని కోరడం జరిగిందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి గారు స్పందించి డిఎస్ఓను వెంటనే అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు. వినియోగదారుల చట్టాలను అవగాహన సదస్సులు కచ్చితంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారుల చట్టాల వల్ల ప్రజలకు విద్యార్థులకు ఉపయోగకరమని చెప్పడం జరిగిందన్నారు.

# మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసే వారి అక్రమ తొలగింపులు వెంటనే ఆపాలి



– కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన సిఐటియు నాయకులు

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజనం కార్మికులను అక్రమంగా తొలగించి వారి కడుపులు కొడుతున్నారని సిఐటియు నాయకులు తెలిపారు ఈరోజు ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా సిఐటియు కోశాధికారి సిహెచ్ సాయి బాబా ఉపాధ్యక్షులు కే సుధాకరప్ప జి ఏసు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి కల్లూరు మండలం షరీఫ్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు లక్ష్మీపురం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎస్ జహారాభి, పీ రాజమ్మ మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ నిర్వహిస్తున్నారని గత 20 సంవత్సరాల నుండి ఎటువంటి లోపాలు లేకుండా బిల్లులు, బియ్యము నెలసరి వేతనాలు రాకపోయినా కూరగాయల రేట్లు సరుకుల రేట్లు పెరిగిన అప్పులు గాని తెచ్చి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారని వారు తెలిపారు ప్రభుత్వం మారినప్పుడల్లా మావాళ్ళు చేయాలని సాకుతో రాజకీయ నాయకులు అధికారులపై ఒత్తిడి తెచ్చి మీరు దిగిపోవాలి అని అక్రమంగా తొలగించడం జరుగుతుందని ఇది అన్యాయమని వారు తెలిపారు ఒకపక్క ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మేము ఎవరిని కూడా తీసివేయమని చెబుతున్న క్రింది స్థాయి రాజకీయ నాయకులు ఒత్తిడి చేసి మహిళలని చూడకుండా కూడా తొలగించడం ఎంతవరకు సమంజసం అని వారు తెలిపారు మీకు వారి మీద ప్రేమ ఉంటే వారికి వేరే ఉపాధి చూపించాలని వారికి హితవు పలికారు ఇలాంటి అక్రమ తొలగింపులు ఆపకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు చేయవలసి వస్తుందని వారు హెచ్చరించారు కలెక్టర్ గారు వెంటనే జోక్యం చేసుకొని అక్రమంగా తొలగించిన కల్లూరు మండలం షరీన్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ జహారాభిని మరియు లక్ష్మీపురం జిల్లా పరిషత్ హై స్కూల్ పి రాజమ్మ ను మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలను కొనసాగించాలని వారు తెలిపారు.

# అర్జీ దారులను పదే పదే తిప్పించుకోవద్దు

- చేయగలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- ప్రజల నుండి పాజిటివ్ స్పందన వచ్చేలా ప్రభుత్వ సేవలు అందించాలి
- హాస్టల్స్, స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలి
- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : అర్జీ దారులను పది సార్లు తిప్పించుకోవద్దని, చేయగలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంబంధం కాని సమస్యలు, చేయగలిగిన సమస్యల పరిష్కారం లో ఏ మాత్రం జాప్యం చేయకూడదని అధికారులను ఆదేశించారు.. ఎంతో దూరం నుండి వస్తారని, ఒక రోజు కూలీ వదులుకుని వచ్చే వారు ఉంటారు కాబట్టి అధికారులు సమస్యల పరిష్కారం లో శ్రద్ధ చూపించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కువ కేసులు రీ ఓపెన్ అవుతున్నాయని, అర్జీ దారునితో వ్యక్తిగతంగా మాట్లాడితే సమస్య నాణ్యతగా పరిష్కారం అవుతుందని, రీ ఓపెన్ కాదని సూచించారు. ఎప్పటికప్పుడు వచ్చిన అర్జీలను వెంటనే ఓపెన్ చేసి చూడాలని, వచ్చిన అర్జీలను గడువు లోపు నాణ్యతతో పరిష్కరించి ఎండార్స్మెంట్ సంబంధిత అర్జీదారుడుకి అర్థమయ్యే రీతిలో వివరంగా చెప్పాలని సూచించారు. కింద స్థాయి అధికారులకు వదలిపెట్టకుండా, జిల్లా అధికారి స్వయంగా అర్జీ దారులతో మాట్లాడి విషయం వివరిస్తే కేసులు రీఓపెన్ అవ్వవు అని కలెక్టర్ తెలిపారు. వివిధ ప్రభుత్వ సేవలకు సంబంధించి జిల్లాలో ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ బాగోలేదని, ఇందులో పురోగతి తీసుకొని రావాలన్నారు. ప్రజలు సంతృప్తి చెందే విధంగా సర్వీస్ లు బాగా ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎక్కడైనా ఏదైనా ఫిర్యాదులు వస్తే వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. సీఎంఓ, డిప్యూటీ సీఎం, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారి నుండి వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలన్నారు. పాఠశాలలో, వసతి గృహాలలో, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం నాణ్యతతో పెట్టాలన్నారు.. ఏఎన్ఎమ్ లు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయడం లాంటివి పక్కాగా జరగాలన్నారు..వసతి గృహాల డోర్లకి మెష్ లు వేయించాలన్నారు. టాయిలెట్స్ ఏమైనా మరమ్మతులు ఉంటే అందుకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ వసతి గృహాల అధికారులను ఆదేశించారు.. వసతి గృహాల వద్ద ముళ్ళ పొదలు లేకుండా క్లీన్ చేయించాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు.. వసతి గృహాల బయట లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు.. పిల్లలతో బట్టలు ఉతికించకూడదని, వాషింగ్ మెషీన్ లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు..భోజనం నాణ్యతతో లేదు అనే ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలన్నారు.. శుభ్రం చేసిన తేదీని కూడా సంబంధిత ట్యాంక్ వద్ద బోర్డు లలో రాయాలని కలెక్టర్ తెలిపారు.... ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు 24 గంటలు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలన్నారు.. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ మెయింటైన్ చేయాలన్నారు.. మందులు, పరీక్షలు ఆసుపత్రిలోనే చేయాలని, బయటికి పంపించకూడదన్నారు.. తాగు నీటికి క్లోరినేషన్ పరీక్షలు చేయించాలని, త్రాగునీటి పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. .త్రాగునీటి పైపులైన్ లు గ్రామాల్లో ఏ విధంగా ఉన్నాయి, నీరు కలుషితం అవుతోందా అని వెరిఫై చేసుకోవాలన్నారు..మండల స్పెషల్ అధికారులు గ్రామాలను సందర్శించినప్పుడు అక్కడ ఉన్నటువంటి సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలి అనేదానిపైన రెండు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు... కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పథకం కింద ఆర్డబ్ల్యూఎస్ వారు టాయిలెట్ కాంప్లెక్స్ లు నిర్మిస్తున్నారన్నారు.. డిఎంహెచ్ఓ, బీసీ, సోషల్ వెల్ఫేర్, టూరిజం, కార్పొరేషన్ తదితర శాఖలు శానిటరీ కాంప్లెక్స్ లు అవసరం అయితే శుక్రవారం నాటికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు...... వివిధ శాఖల అధికారులు ఇంటర్ డిపార్ట్మెంట్ సమస్యలు లేకుండా కో ఆర్డినేషన్ తో పరిష్కరించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి



మన గళం,కర్నూలు సిటి : కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు భవనాలను జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి పరిశీలించారు. సోమవారం నగరం లోని మారుతి మెగా సిటీ సమీపంలో ఉన్న ప్రతిభ స్కూల్, నన్నూరు టోల్ గేట్ సమీపంలో ఉన్న ఎస్.వి.ఈ.ఎస్ ఒకేషనల్ కాలేజీ భవన సముదాయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రతిభ స్కూల్, ఎస్.వి.ఈ.ఎస్ ఒకేషనల్ కాలేజీ లో కలియ తిరిగి భవనాలను పరిశీలించారు. మ్యాపుల ద్వారా ఎన్ని భవనాలు ఉన్నాయి, విస్తీర్ణం ఎంత ఉందని చూశారు.. అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఈ పర్యటన లో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి,ఆయా మండలాల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# వైద్య విద్యలో దృఢ సంకల్పం సామాజిక దృక్పథం అవసరం

-వైద్య విద్య పూర్తి చేయాలి అంటే దృఢ సంకల్పం అంకిత భావం ముఖ్యం
- మెడిసిన్ మొదటి సం. క్లాసులు ప్రారంభం



మన గళం,కర్నూలు వైద్యం : వైద్య విద్య ఉన్నతమైన ఇది ప్రజల ప్రాణాలు కాపాడేదని వైద్య విద్య పూర్తి చేయాలంటే దృఢ సంకల్పం ముఖ్యమని అదేవిధంగా అంకితభావంతో చదవాలని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ , కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ అన్నారు.2025-26 గాను యం.బి.బి.ఎస్ మొదటి సంవత్సరం క్లాసులు సోమవారం ప్రారంభం కావడం జరిగింది. మొదటి రోజు మెడిసిన్ సీటు పొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఇంట్రడక్షన్ సెషన్ నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ మాట్లాడుతూ వైద్య విద్య ఉన్నతమైనదని రోగుల ప్రాణాలను కాపాడేదని అందుకే ఈ విద్యలో సామాజిక దృక్పథం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. వైద్య విద్యలో సీటు సాధించడంతోనే మీ సంకల్పం పూర్తి కాలేదని ఇది మొదటి మెట్టు మాత్రమే అని ఆమె పేర్కొన్నారు. ఈ విద్యలో అంకితభావం ఎంతో ముఖ్యమని ప్రణాళికబద్ధంగా చదివితే సులభంగా వైద్య విద్యను పూర్తి చేయవచ్చునని తెలిపారు. వైద్య విద్యలో స్థానం సాధించడానికి ఎంతో కృషి చేసిన మీ తల్లిదండ్రులను మరవరాదని వారి కోరిక ఆశ మీరు వైద్య విద్య పూర్తి చేసినప్పుడే పూర్తి అవుతుంది అని అది సీటు సాధించటం మాత్రమే కాదని గుర్తు చేశారు. కర్నూల్ మెడికల్ కాలేజ్ కి ఎంతో గొప్ప పేరు ఉందని ఆ కీర్తిని నిలపాల్సిన బాధ్యత ప్రతీ విద్యార్థి కి వుంటుంది అని తెలిపారు. అటెండెన్స్ విషయము క్రమశిక్షణ రాహిత్యాన్ని ఎటువంటి పరిస్థితుల్లో సహించమని ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తల్లిదండ్రులు తమ పిల్లల్ని తరచూ గమనిస్తూ ఉండాలన్నారు. అడిషనల్ డి.యం.ఇ %ు% హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్య విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలు చేస్తూ మీ పిల్లలు సీటు సాధించడానికి ఎంత తోడ్పాటునందించారో అదే తోడ్పాటు మరియు వారిపై పర్యవేక్షణ వైద్య విద్య పూర్తి అయ్యేంతవరకు ఉండాలని కోరారు. కర్నూల్ మెడికల్ కాలేజీలో వైద్య విద్య ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం నేర్చుకోవడం అంటే ఎంతో గొప్ప విషయమని పేద ప్రజలకు సేవలందించడం వారి తోడ్పాటుతో వైద్య విద్య నేర్చుకోవడం అంటే అది అందరికీ అవకాశం రాదు అని తెలిపారు. వైద్య విద్యలో ప్రతిరోజు విలువైనదే అని అది పూర్తయ్యేంతవరకు రోజువారి ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ సాయి సుధీర్ డాక్టర్ హరి చరణ్ డాక్టర్ రేణుక దేవి డా. విజయానంద్ బాబు, మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ కో ఆర్డినేటర్ %ు% అకడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సింధియా శుభప్రద, వివిధ విభాగాధిపతులు విద్యార్థుల తల్లిదండ్రులు మొదటి సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాలు

- అవగాహన పోస్టర్ విడుదల చేసిన అడిషనల్ డియం.ఇ , ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ



మన గళం, కర్నూలు వైద్యం : కర్నూలు మెడికల్ కాలేజీలోని ఫార్మకాలజీ విభాగము లోని "ఔషధ దుష్ప్రభావాల పర్యవేక్షణ కేంద్రం" ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 23 వరకు నిర్వహిస్తున్న 5 వ జాతీయ ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా అవగాహన గోడ పత్రికను అడిషనల్ డి. యం.ఇ %ు% మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.కె.చిట్టి నరసమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మందుల వల్ల ఏదైనా దుష్ప్రభావాలకు గురి అయితే టోల్ ఫ్రీ నంబర్ 1800-180-3024 కు ఫోన్ చేయాలని లేదా ఫార్మకాలజి విభాగం ఎఎంసి సెంటర్ కు తెలపాలని కోరారు. ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ఈ 5వ జాతీయ వారత్సవాల థిమ్ ఏమనగా మీ ఆరోగ్య భద్రత ఒక క్లిక్ దూరం లో పివిపిఐ నివేదించడమని తెలిపారు. ఈ వారోత్సవాల సందర్భంగా మందుల వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన , వక్తృత్వ పోటీలు నిర్వహించామని తెలిపారు. ఫార్మకాలజీ విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డా.ఉషారాణి, అసోసియేట్ లు డా రాజేశ్వరమ్మ, డా.రజనీకాంత్, అసిస్టెంట్ లు డా. బాను ప్రకాశ్, డా.హరిత, డా రమ్య, డా అల్తాఫ్ డా.రాజ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న మహిళలు, బాలికలకు తక్షణ సహాయం అందించడానికి వన్ స్టాప్ సెంటర్ అందుబాటులో ఉంటుంది

- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : ఆపదలో ఉన్న మహిళలు, బాలికలకు తక్షణ సహాయం అందించడానికి వన్ స్టాప్ సెంటర్ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మిషన్ శక్తి పథకం వన్ స్టాప్ సెంటర్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వన్ స్టాప్ సెంటర్ - మిషన్ శక్తి ద్వారా గృహ హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలికలపై లైంగిక వేధింపులు, కిడ్నాప్‌లు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు వంటి సందర్భాల్లో బాధిత మహిళలకు చట్టపరమైన, వైద్య, మానసిక, సలహా మరియు పునరావాస సహాయం అందజేయబడుతుందన్నారు.. మహిళలు, బాలికలు తక్షణ సహాయం కోసం స్థానిక వన్ స్టాప్ సెంటర్‌ను సంప్రదించవచ్చున్నారు.. వన్ స్టాప్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని, బాధిత మహిళలు మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి సహాయం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.విజయ, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ విజయ లక్ష్మి, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ పి.మేరీ స్వర్ణలత, జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో నాకాబందీ



(మన గళం,కర్నూలు క్రైం) : కర్నూలు నగరంలో సోమవారం పోలీసుల నాకాబందీ జరిగింది. నగరంలోని స్థానిక రైల్వే స్టేషన్, కొత్తబస్టాండ్,తదితర ప్రధాన కూడళ్లలో ఈ కార్యక్రమం కొనసాగింది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు టౌన్ డిఎస్పీ జె.బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ నాకాబందీ కొనసాగింది. టూటౌన్ పరిధిలో ఉన్న రైల్వే స్టేషన్లో సీ.ఐ.నాగరాజా రావు పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది డాగ్ స్క్వాడ్,బాంబ్ స్క్వాడ్ లతో తనిఖీలు నిర్వహించారు. రైళ్లలో ప్రయాణిస్తున్న ప్రయాణీకులనుంచి వివరాలను అడిగి, తెలుసుకున్నారు.

# నగరపాలకలో చంటిబిడ్డల తల్లులకు ప్రత్యేక గది

- ప్రారంభించిన కమిషనర్ పి.విశ్వనాథ్
- కొన్ని ఏళ్ళ సమస్యకు పరిష్కార మోక్షం



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : నగరపాలక సంస్థ కార్యాలయానికి ప్రతిరోజూ తమ పనుల కోసం వచ్చే చంటి బిడ్డల తల్లులు, ఎక్కువసేపు క్యూలైన్‌లో వేచి ఉండే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. శిశువులకు పాలు పట్టించుకునే ప్రత్యేక సదుపాయం లేకపోవడంతో ఇన్నేళ్లుగా ఇబ్బంది పడ్డారు. ఈ సమస్య నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ దృష్టికి వెళ్ళగా, వెంటనే ప్రత్యేకంగా స్తన్యపాన గది ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తల్లులకు సౌకర్యవంతంగా ఉండేలా ఫర్నిచర్, ఫ్లోరింగ్, కర్టెన్లు, ఫ్యాన్ వంటి అన్ని అవసరమైన ఏర్పాట్లు చేసి, సోమవారం ఆ గదిని ఆయన స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. శిశువుల ఆరోగ్యమే భవిష్యత్ సమాజానికి పునాది, తల్లులు ఎటువంటి ఇబ్బంది లేకుండా, తమ బిడ్డలకు పాలు పట్టించుకునే సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, డీఈఈ గిరిరాజ్, ఏఈ ఖాసిం వలి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత

- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
- ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 54 అర్జీలు



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : నగర ప్రజలు తెలుపుతున్న సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇచ్చి, నిర్దేశిత గడువులోపు అర్జీలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి తొలిసారి 54 ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు తర్వాత ఈ బైక్‌లపై భారీ తగ్గింపు



మన గళం, : భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న మోటార్ సైకిల్, హీరో స్ప్లెండర్ ప్లస్ ఇప్పుడు గతంలో కంటే చౌకగా లభిస్తుంది. జీఎస్టీ 2.0 అమలు తర్వాత బైక్ ధర భారీగా తగ్గింది. ఇది సగటు వినియోగదారునికి మరింత సరసమైనదిగా మారింది. మీరు ఈ పండుగ సీజన్‌లో కొత్త బైక్ కొనాలని ప్లాన్ చేస్తుంటే ఇది సరైన అవకాశం.

జీఎస్టీ తగ్గింపు తర్వాత కొత్త ధర:

హీరో స్ప్లెండర్ ప్లస్ గతంలో 28 తో రూ.80,166 కు అందుబాటులో ఉండేది. ఇప్పుడు ఈ పన్నును 18 కు తగ్గించారు. ఫలితంగా కస్టమర్లు ఇప్పుడు ఈ బైక్‌ను కేవలం రూ.73,764 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) ప్రారంభ ధరకు కొనుగోలు చేయవచ్చు. దీని అర్థం ఈ ప్రసిద్ధ బైక్‌పై రూ.6,402 ప్రయోజనం లభించనుంది. హీరో స్ప్లెండర్ ప్లస్ డిజైన్ ఎల్లప్పుడూ సరళంగా, క్లాసిక్‌గా ఉంటుంది. అన్ని వయసుల వారిని ఆకట్టుకుంటుంది. కొత్త మోడల్ మెరుగైన గ్రాఫిక్స్, డ్యూయల్-టోన్ కలర్ ఆప్షన్‌లను కలిగి ఉంది. వీటిలో హెవీ గ్రే విత్ గ్రీన్, బ్లాక్ విత్ పర్పుల్, మ్యాట్ షీల్డ్ గోల్డ్ ఉన్నాయి. దీని కాంపాక్ట్ బాడీ, లైట్ వెయిట్ నగరం, గ్రామీణ ప్రాంతాలలో సులభంగా మారడానికి వీలు కల్పిస్తాయి.

ఇంజిన్, మైలేజ్: హీరో స్ప్లెండర్ ప్లస్ 97.26 ఫేజ్-2 కంప్లైంట్ ఎయిర్-కూల్డ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఈ ఇంజిన్ 8.02 పవర్, 8.05 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 4-స్పీడ్ గేర్‌బాక్స్‌తో జతచేసి ఉంటుంది. దీని గరిష్ట వేగం గంటకు 87 కి.మీ. దీని అతిపెద్ద హైలైట్ దాని ఇంధన సామర్థ్యం. ??ఇది 70- 80 కి.మీ.పీ.ఎల్ వరకు ఉంటుంది. ఇది భారతదేశంలో అత్యంత ఇంధన-సమర్థవంతమైన కమ్యూటర్ బైక్‌లలో ఒకటిగా నిలిచింది. హీరో స్ప్లెండర్ ప్లస్ తో పాటు, భారతీయ ద్విచక్ర వాహన మార్కెట్ వివిధ రకాల బైక్‌లను అందిస్తుంది. వివిధ కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా ఎంపికలను అందిస్తుంది. %ూ% రైడర్ ధరలు రూ.87,625 నుండి ప్రారంభమవుతాయి. ఇప్పుడు ధరలు తగ్గింపు తర్వాత రూ.7,700 వరకు ఆదా చేసుకోవచ్చు. బడ్జెట్ రైడర్లకు హీరో డీలక్స్ కూడా మంచి ఎంపిక కావచ్చు. జీఎస్టీ తగ్గింపు తర్వాత దీని ప్రారంభ ధర రూ.60,738, ఇది రూ.5,805 వరకు తగ్గింపుతో లభిస్తుంది. అదే సమయంలో 125%ఎ% విభాగంలో నమ్మకమైన ఇంజిన్, సౌకర్యవంతమైన పనితీరుతో కూడిన హోండా షైన్ 125 రూ.85,590 నుండి ప్రారంభమవుతుంది. వినియోగదారులు రూ.7,443 వరకు ఆదా చేస్తారు. అతిపెద్ద ప్రయోజనం హోండా 125 పై కనిపిస్తుంది. ఇది రూ.93,247 నుండి ప్రారంభమై రూ.8,447 వరకు తగ్గింపుతో అందిస్తుంది.

# సంపాదకీయం

మధునాపంతుల స్ఫూర్తి చిహ్నం ఆంధ్రీ కుటీరం

ఫ్రెంచి యానాం పట్టణ గ్రామానికి అతి సమీపంలో ఉన్న కుగ్రామం పల్లిపాలెం. ఇక్కడి నుంచే ఆంధ్ర పురాణం కావ్యకర్త మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి గారు తన సాహిత్య ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆయనే దాదాపు ఏడున్నర దశాబ్దాల క్రితం ఈ ఊరిలో 'ఆంధ్రీ కుటీరం'ను ప్రారంభించారు. ప్రాంతాలతో సంబంధం లేకుండా అన్ని ప్రాంతాలకు చెందిన కవులు, రచయితలు ఈ గ్రామం వచ్చి, ఆంధ్రీ కుటీరంలో తమ సాహిత్య సంపదను పంచుకున్నారు. ఈ కుటీరాన్ని, దాని తరఫున జరిగిన సాహిత్య సేవని ఇప్పుడు మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి గారి తమ్ముడి కుమారుడు మధునాపంతుల సత్యనారాయణ నేటికీ కొనసాగిస్తున్నారు. ఆంధ్రీ కుటీరం నిర్వహణ గురించి, దాని ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాల గురించి సత్యనారాయణ గారితో జరిపిన సంభాషణ ఇది. కోనసీమ జిల్లాలో మారుమూల ఉన్న ఈ పల్లిపాలెంలో ఆంధ్రీ కుటీరం గురించి, ఇక్కడికి వచ్చిన గొప్ప సాహితీవేత్తల గురించి, మీరు ఇప్పుడు చేస్తున్న కార్యక్రమాల గురించి చెప్పండి? కాకినాడ జిల్లా, కాజులూరు మండలం, పల్లిపాలెం మా స్వగ్రామం. శతాబ్దాల క్రితం ఇక్కడకు వచ్చి మా కుటుంబాలు స్థిరపడ్డాయి. భిషగ్రత్న మధునాపంతుల సత్య నారాయణ మూర్తి %-% లక్ష్మమ్మల ప్రథమ సంతానం కళా ప్రపూర్ణ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రిగారు. ఆయన తమ్ముడు మధునాపంతుల సూరయ్య శాస్త్రి. సత్యనారాయణ శాస్త్రి గారు తన 14వ ఏట ఈ ఆంధ్రీకుటీరం స్థాపించారు. ఆంధ్రీ కుటీర లక్ష్యాలు%-% గ్రామంలో సాహిత్య చైతన్యం తీసుకురావడం, యువత దారి తప్పకుండా వారిని పఠనం వైపు, రచనల వైపు మళ్ళించడం, దళితులకు సంస్కృత విద్యాబోధన, అలాగే ఒక గ్రంథాలయ స్థాపన. ఆంధ్రీకుటీరం 1939లో 'ఆంధ్రి' అనే మాసపత్రికను ప్రారంభించింది. దీనికి పిఠాపురం ఆస్థాన కవి ఓలేటి వేంకట రామ శాస్త్రి సర్వాధ్యక్షులు. 'ఆంధ్రి' పత్రికకు చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి మొదలుకొని గుర్రం జాషువా వంటివారు తమ రచనలు పంపి ప్రోత్సహించారు. అయితే 42 సంచికలు మాత్రమే వచ్చాయి. రెండవ ప్రపంచ యుద్ధం కారణంగా పేపర్ కొరత మొదలైన సమస్యల వల్ల పత్రిక ఆగిపోయింది. 'ఆంధ్రి' పత్రిక ద్వారా ప్రసిద్ధులైన రచయితలను పరిచయం చేస్తూ మధునాపంతుల సంపాదక వ్యాసాలు రాశారు. అవి అనంతర కాలంలో శతాధిక రచయితల సమాచారంతో 'ఆంధ్ర రచయితలు' అనే ప్రామాణిక గ్రంథంగా విడుదలయ్యింది. మీ పెద్దనాన్నగారికి మీరు సాహిత్య వారసులు అనుకోవాలా? మీ కుటుంబంలో మరెవరైనా సాహిత్య సృజన చేసినవారున్నారా? ఆస్తికైతే ప్రత్యకించి వారసులు ఉంటారు. కానీ సాహిత్యకారులకు ఆ రంగంలో విశేష కృషి చేస్తున్న వారంతా వారసులే. నా వరకు నేను భాషా ప్రవీణ చదువుకుని పండిత శిక్షణ పొంది తెలుగు ఎంఏ చేసి మూడు దశాబ్దాలు తెలుగు పండితుడుగా పనిచేసిన వాడినే. కుటుంబ వాతావరణం, సంస్కృతాంధ్రాలు చదివి ఉండడం నన్ను సాహిత్యంవైపు, తెలుగు పండితుడిగా ఉద్యోగం వైపు ప్రోత్సహించాయి. పద్యం రాయడం మొదలుపెట్టిన రోజుల్లో పెద నాన్నగారి 'ఆంధ్ర పురాణం' చేతికొచ్చింది. రాస్తే పెద్దనాన్నగారిలా పద్యం రాయాలి. లేకపోతే ఊరుకోవాలి. కానీ ఊరుకోలేకపోయాను. వచన కవిత్వం వైపు మళ్లాను. 70%-%80 దశకాలలో కాకినాడలో గొప్ప సాహిత్య వాతావరణం ఉండేది. సోమ సుందర్, అద్దేపల్లి వంటి వారు ఉత్సాహభరితంగా సాహిత్య కార్యక్రమాలు చేసేవారు. వాటిలో పాల్గొనడం నాకు మరింత స్ఫూర్తినిచ్చింది. అప్పుడప్పుడు నేను రాసిన వచన కవిత్వం పత్రికల్లోనూ, ప్రత్యేక సంచికల్లోనూ ప్రచురణ కావడం మరింత ప్రోత్సాహాన్ని అందించింది. మధునాపంతుల కుటుంబంలో సత్యనారాయణశాస్త్రి గారి మూడవ కుమారుడు మధునామూర్తి జర్నలిస్టుగా ఉద్యోగం చేస్తున్నాడు. వ్యాస రచనలు చేశాడు. మా చిన్నమ్మాయి మధునాపంతుల (ఆకొండి) రత్న కళిక కవిత్వం రాయడమే కాక 'ఆంధ్రి' పత్రికలపై పరిశోధన చేసి యంఫిల్ పట్టా పొందింది. మా తండ్రి 'మూక పంచశతి'ని అనువాదం చేసి 'దేవీ నవతి' పేరుతో ప్రకటించారు. మా తాతగారు 1927 లోనే ఆ కొండి రామమూర్తి గారి ఆయుర్వేద జీవితం మీద పెద్ద పుస్తకం రాశారు. ఆ విధంగా సత్యనారాయణ శాస్త్రి గారికి పూర్వమే సాహిత్య సృజన దిశగా అడుగులు వేసిన కుటుంబం మాది. ప్రతి ఏటా ఒక సీనియర్ రచయితకి, ఇద్దరు కొత్త వారికి మీరు కథా గౌరవ పురస్కారం ఇస్తున్నారు. దీని నేపథ్యం ఏమిటి? ఎంపిక బాధ్యత ఎవరిది? అలాగే ఆంధ్రీకుటీరం ఇస్తున్న ఇతర పురస్కారాల గురించి చెప్పండి? మా కుటుంబాలకే చెందిన మధునాపంతుల వెంకటేశ్వర్లు మధుశ్రీలు పేరుతో కవితలు, కథలు రాసేవారు. ఆయన కుమారుడు కిరణ్ మధునాపంతుల సాఫ్ట్వేర్ రంగానికి చెందిన పారిశ్రామికవేత్త. ఆయన తన తండ్రి మరణానంతరం ఏటా 'కథా గౌరవం' అనే పేరుతో ఇద్దరు సీనియర్లకు రూ.20,000 చొప్పున ఒక కొత్త కథా రచయితకు రూ.10,000 చొప్పున నగదు బహుమతి ఇచ్చి సన్మానిస్తున్నారు. ఇక ఆంధ్రీకుటీరం పురస్కారాల మాటకొస్తే ఏటా మధునాపంతుల వారి జయంతులు, వర్ధంతులు జరుపుతాం. కవి పండితులను గౌరవిస్తాం. అలాగే రామకృష్ణ కవుల సాహిత్య సమాలోచన సభలు జరుపుతాం. అవధాన రంగానికి చెందిన వారిని గౌరవిస్తాం. ఆచార్య బేతవోలు రామబ్రహ్మం (పద్యకవిత్వం), దర్భశయనం శ్రీనివాస ఆచార్య (వచన కవిత్వం) మొదటి పురస్కారాలను అందుకున్నారు. ఇక పురస్కారాల ఎంపికకు ప్రత్యేకమైన జ్యూరీ అంటూ ఏమీ ఉండదు. మా కుటుంబాలలో చాలామంది మంచి చదువరులు ఉన్నారు. మేమే వీలైనప్పుడల్లా సేకరించి చదువుకొని ఒకరి అభిప్రాయాలు ఒకరు పంచుకొని నలుగురు ఐదుగురిని ఎంపిక చేస్తాం. కిరణ్ మధునాపంతుల, నేను ఒక నిర్ణయానికి వచ్చాక ప్రకటిస్తాం. కొందరు మిత్రులు 'ఫలానా రచయితలు మీ దృష్టికి వచ్చారా' అని అడిగినప్పుడు ఆ పుస్తకాలు మా దగ్గర లేకపోతే డబ్బు పంపి తెప్పించుకుని, చర్చించుకుని ఒక నిర్ణయానికి వస్తాం. ఈ మధ్య మీరు ఈ ఆంధ్రీ కుటీరంలో ప్రారంభించి 'రత్నప్రభ' గ్రంథాలయం గురించి చెప్పండి? రత్న ప్రభా గ్రంథాలయం 2024 జనవరిలో ప్రారంభించాం. కవి, రచయిత మిత్రులు కొందరు వదాన్యులు ఇప్పటికీ 12 వేలకు పైగా పుస్తకాలు వితరణ చేశారు. ఈ గ్రంథాలన్నీ సంరంక్షించడానికి ఒక సువిశాలమైన గదిని, లైబ్రేరియన్‌ను ఏర్పాటు చేశాం. పరిశోధకులు, కవులు వస్తే వారు ఉండడానికి మంచి గది ఏర్పాటు చేశాం.

# డోన్ 44వజాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

మన గళండోన్ మండలం సమీపంలోని 44వ జాతీయ రహదారిపై ఈరోజు సోమవారం ఉదయం 11 సమయంలో నందికొట్కూరు నుండి కదిరికి వెళ్తున్న టాటా సుమో వాహనము డోన్ సమీపంలోని దత్తాత్రేయ దేవాలయం ఆపోజిట్ లో వాహనం వెనుక టైర్ పగిలి వాహనము బోల్తా పడినది. సదరు వాహనము కర్నూలు నుంచి బెంగళూరు పోయే హైవేలో వెళుతుండగా వాహనం టైరు పగిలి రోడ్డుకు అవతల వైపు అనగా బెంగళూరు వైపు బెంగళూరు రోడ్డు వైపు పడిపోయినది అంతట డోన్ టౌన్ సిఐ ఇంతియాజ్ భాష, మరియు వారి సిబ్బంది వెంటనే సదరు వాహనంలోని ఇద్దరు వ్యక్తులను బయటకు తీసి సదరు వాహనం ని రోడ్డు పక్కగా పెట్టించి వాహనం డ్రైవరు మరియు మరొక వ్యక్తికి తగిలిన గాయముల చికిత్స నిమిత్తము హైవే వెహికల్ నందు పంపడమైనది. యాక్సిడెంట్ జరిగిన నిమిషాలలోనే డోన్ టౌన్ వారి సిబ్బంది సదరు వాహనాన్ని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మరియు అందులోని వ్యక్తులను రక్షించి చికిత్స నిమిత్తం తరలించడమైనది. ఇందుకుగాను సకాలంలో స్పందించి చేసిన పోలీసులకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.





# దేవాదయశాఖ భూములను విక్రయానికి టిడిపి నేతల యత్నం

మన గళం : కృష్ణగిరి మండలం కోయిలకొండ గ్రామంలోని దేవాదయశాఖ భూములను స్వలాభం కోసం విక్రయించేందుకు టిడిపి నాయకులు కుట్ర పన్నుతున్నారని మండల ప్రజాప్రతినిధులు ఆరోపించారు. కోయిలకొండ గ్రామం సర్వే నంబర్ 457లో మొత్తం 15.40 ఎకరాల శ్రీ ఈశ్వర స్వామి దేవాదయశాఖ మాన్యం భూమి ఉంది. 2002లో ఇందులో 6 ఎకరాలు అప్పటి ప్రభుత్వం రెవెన్యూ శాఖకు విక్రయించి, మోడల్ కాలనీగా మార్చారు. ప్రస్తుతం మిగిలిన 9.40 ఎకరాల్లో 2 ఎకరాలను ప్లాట్లుగా మార్చి విక్రయించాలనే ప్రయత్నం జరుగుతుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కృష్ణగిరి మండల అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ, "దేవాదయశాఖ భూములను అమ్మడం నేరం. ఈ భూములు అమ్మకానికి ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని హెచ్చరించారు. ఈ



విషయమై వెంకట్రామిరెడ్డి దేవాదయశాఖ సూపరిండెంటుకు వినతిపత్రం సమర్పించారు.

# దేవరగట్టు బన్ని ఉత్సవాలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

– జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి





మన గళం,కర్నూలు కలెక్టరేట్ : అక్టోబర్ 2 వ తేదీన జరిగే దేవరగట్టు బన్ని ఉత్సవాలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో దేవరగట్టు లో దసరా పండుగ సందర్భంగా జరుపుకునే బన్ని ఉత్సవాల నిర్వహణపై ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...నెరణికి, నెరణికి తాండ,కొత్తపేట, దేవరగట్టు గ్రామాల ప్రజలు బన్ని ఉత్సవాన్ని ఎలాంటి సమస్యలు రాకుండా పండుగ లాగా జరుపుకోవాలని సూచించారు.. ఎవరూ గాయపడడం కానీ, ఇబ్బంది పడడం కానీ జరగకుండా సంతోషకరమైన వాతావరణంలో ఉత్సవం జరుపుకోవాలని కలెక్టర్ నాలుగు గ్రామాల తరపు నుంచి హాజరైన సభ్యులకు సూచించారు..ఉత్సవ నిర్వహణకు ప్రభుత్వం తరపు నుంచి వసతుల కల్పన తదితర అంశాలపై ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నెరణికి, దేవరగట్టు రోడ్ల కు సంబంధించి అవసరమైన చోట ప్యాచ్ వర్క్స్ చేయాలని పంచాయతీ రాజ్ శాఖ, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు..విద్యుత్ సరఫరా లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, జనరేటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రంగా ఉండేలా ఏర్పాట్లను చూసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. శాంతి, భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. సత్వర వైద్యసేవలకై అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ కలిగిన 4 అంబులెన్స్ లు, టెంపరరీగా 20 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో పాటు తగినంత మంది డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బందిని నియమించాలని, మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఎంహెచ్వో ను ఆదేశించారు. బన్నీ ఉత్సవ పర్యవేక్షణకు 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బన్ని ఉత్సవం రోజున అక్రమ మద్యం సరఫరా , మద్యం అమ్మకాలు జరగకుండా చూసుకోవాలని అబ్కారీ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. మైక్ సిస్టం, లైటింగ్ అరేంజ్మెంట్ తదితర ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, మీ ద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ... అవసరమైన ప్రదేశాలలో బ్యారికేడింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు.. ఇరుకుగా ఉన్న రోడ్డు పనులు సరి చేయాలని, రోడ్లు చిన్నగా ఉన్నందున లోపలికి వెళ్లేందుకు వీలుగా చిన్నగా ఉండే అగ్ని మాపక యంత్రాలు ఏర్పాటు చేయాలని, ఎక్సైజ్, పోలీస్ శాఖ సమన్వయంతో నాటు సారా, మద్యం నియంత్రించే చర్యలు తీసుకోవాలని సూచించారు. కర్రలకు రింగులు ఉన్న వాటిని ముందుగానే స్వాధీనం చేసుకోవాలని పోలీస్ శాఖ సిబ్బందిని ఆదేశించారు.పాత భవనాలను గుర్తించి, వాటి మీదకు ప్రజలు ఎక్కకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉత్సవం ప్రశాంతంగా జరిగేలా గ్రామస్థులు సహకరించాలని ఎస్పీ కోరారు. ఉత్సవం పర్యవేక్షణకు తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని, సీసీ కెమెరాల తో పాటు 10 డ్రోన్ లు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ వివరించారు. సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ...గుడి దగ్గర ప్రత్యేకంగా బారికేడ్ చేయించాలని, మెట్ల పక్కన భక్తులు పడిపోకుండా తాళ్లు కట్టాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా మల్లేశ్వర స్వామి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను కలెక్టర్ ,ఎస్పీ ,సబ్ కలెక్టర్ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ , డి ఆర్ ఓ వెంకటనారాయణమ్మ , జడ్పీ సీఈవో నాసర రెడ్డి,డి ఏం హెచ్ ఓ శాంతికళ,ఆర్డిఓ భరత్ నాయక్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి , డిపిఓ భాస్కర్, హెచ్ ఎన్ ఎస్ ఎస్, ఇరిగేషన్ ఎస్ ఈ లు, ఆర్ ఎం ఆర్ టి సి, పి డి డ్వామా, డిటిసి, ఆలూరు – హొలగుంద తహసీల్దార్ లు, స ఎంపి డిఓ లు, ఫారెస్ట్ ,ట్రాన్స్కో , పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇంజనీర్లు, ఎక్సైజ్ అధికారులు ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు..మీ నగరంలో రేట్లు ఇలా

మన గళం, దేశంలో బంగారం, వెండి ధరలు ఎల్లప్పుడూ మార్కెట్‌లో హాట్ టాపిక్‌గా ఉంటాయి. నిన్నటితో పోల్చుకుంటే ఈరోజు ఉదయం నాటికి వీటి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో నేడు (సెప్టెంబర్ 22, 2025) ఉదయం 6:15 గంటల నాటికి, హైదరాబాద్, ముంబైలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాములకు రూ.10 తగ్గి రూ.1,12,140కి చేరగా, 22 క్యారెట్ 10 గ్రాములకు రూ.1,02,790కి చేరింది. మరోవైపు వెండి కిలో ధర హైదరాబాద్, కేరళలో రూ.100 తగ్గి రూ.1,34,900కు చేరుకుంది. ఇదే సమయంలో ఇతర నగరాల్లో వీటి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ చూద్దాం.

బంగారం, వెండి ధరల తాజా అప్డేట్

భారతదేశంలోని వివిధ నగరాల్లో గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం 24 క్యారెట్ బంగారం (10 గ్రాముల) ధరలు ఇలా ఉన్నాయి. ఢిల్లీలో రూ.1,12,290, చెన్నైలో రూ.1,12,250, కోల్‌కతా, పూణేలో రూ.1,12,140, బెంగళూరు, వడోదరలో రూ.1,12,140. ఇక వెండి ధరల విషయానికొస్తే, బెంగళూరులో ఒక కిలోకు రూ.1,33,500గా ఉంది. హైదరాబాద్, చెన్నై, కేరళలో రూ.1,44,900గా, ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, పూణే, వడోదరలో రూ.1,34,900గా ఉన్నాయి. ఈ ధరలు నగరాలను బట్టి మారుతున్నాయి. బంగారం ధరలు ఢిల్లీలో అత్యధికంగా, కోల్‌కతా, పూణే, బెంగళూరు, వడోదరలో కొంచెం తక్కువగా ఉన్నాయి. వెండి ధరలు హైదరాబాద్, చెన్నై, కేరళలో ఎక్కువగా, బెంగళూరులో తక్కువగా ఉన్నాయి. ఈ ధరలు మార్కెట్ పరిస్థితులను బట్టి ఎప్పటికప్పుడు మారుతుంటాయి.

# ఉల్లికి గిట్టు బాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ కోడుమూరు మండలంలో ధర్నా రైతుల ఆందోళనకు వైయస్ఆర్సీపీ సంఘీభావం





మన గళం కోడుమూరు: కోడుమూరు మండలంలోని వెంకటగిరి గ్రామంలో ఉల్లి రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని కర్నూలు జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ మండిపడ్డారు. ఉల్లికి గిట్టుబాటు ధరను ఎత్తేసి పరిహారం చెల్లిస్తామని ప్రభుత్వ ప్రకటనతో రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉల్లికి గిట్టు బాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామంలో సోమవారం రైతులు ఆందోళన చేపట్టారు. రైతుల ధర్నాకు వైయస్ఆర్సీపీ నేతలు సంఘీభావం ప్రకటించారు. ఉల్లి రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును వారు తీవ్రంగా తప్పుపట్టారు. ఈ సందర్భంగా ఎస్వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ

కనీస గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్న ఉల్లి రైతులు చివరకు పంటను రోడ్ల మీద పారవేస్తున్నారు. వారికి అండగా నిలుస్తూ, ఉల్లి కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం, పరిహారం పేరుతో డ్రామాలు ఆడుతోంది. తొలుత క్వింటా ఉల్లికి రూ.1200 గిట్టుబాటు ధరపై హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఎక్కడా పంట మాత్రం కొనుగోలు చేయలేదు. దీనిపై మా పార్టీ ఆందోళనకు దిగడంతో, ఉల్లి రైతులకు పరిహారం ఇస్తామని ప్రకటించింది. ఎక్కడైనా ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే, పరిహారం చెల్లిస్తారు. కానీ, ఇక్కడ ప్రభుత్వం విచిత్రంగా ఉల్లికి గిట్టుబాటు ధర ఇచ్చి, కొనుగోలు చేయకుండా, రైతులకు పరిహారం ఇస్తామని చెబుతోంది అని ఎస్వీ మోహన్‌రెడ్డి తప్పుపట్టారు రైతులకు అండగా ఉంటామని వారు తెలియజేశారు ఈ సందర్భంగా కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ

'ఉల్లి ఎకరాకు దాదాపు 100 క్వింటాళ్ల వరకు పండుతుంది. అలా ఒక హెక్టార్‌లో దాదాపు 250 క్వింటాళ్ల ఉల్లి ఉత్పత్తి అవుతుంది. క్వింటా ఉల్లికి ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర రూ.1200. ఆ ప్రకారం ఒక హెక్టార్‌లో పండే ఉల్లికి రైతులకు రూ.3 లక్షల ఆదాయం రావాలి. కానీ, ఈ ప్రభుత్వం ఉల్లి రైతులకు ఒక్కో హెక్టార్‌కు రూ.50 వేల పరిహారం ఇస్తామని చెబుతోంది. నిజంగా అలా ఇచ్చినా, ఉల్లి రైతు ఒక్కో ఎకరానికి రూ.80 వేల చొప్పున నష్టపోతాడు. మరి ఈ ప్రభుత్వం వారిని ఏ విధంగా ఆదుకున్నట్లు వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు పైగా ఇస్తామన్న పరిహారానికి సంబంధించి, ప్రభుత్వం ఎలాంటి విధి విధానాలు ప్రకటించలేదు. అలాంటప్పుడు అసలు ఆ పరిహారం ఎప్పుడిస్తారో కూడా తెలియడం లేదు.

అయినా కూటమి నేతలు మాత్రం గొప్పలు చెబుతున్నారు. ఉల్లి రైతులకు విపత్తులు వస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెక్టారుకు రూ.25 వేలు ఇస్తాయి. కానీ, మేము రూ.50 వేలు ఇస్తున్నాం అని ఘనంగా చెప్పుకోవడం సిగ్గుచేటని వారు తెలియజేశారు

ఈ సందర్భంగా డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ ఉల్లికి గిట్టుబాటు ధర కల్పించాలి

ఉల్లి రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది. రైతుల వద్ద 2.67 లక్షల టన్నుల ఉల్లి పంట ఉండగా, ఇప్పటి వరకు రూ.13 వేల టన్నులు మాత్రమే కొనుగోలు చేశామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. అలాంటప్పుడు మిగిలిన ఉల్లి పంట కొనుగోలు చేయాలంటే ప్రభుత్వానికి రూ.300 కోట్లు అవసరం. మరోవైపు ఉల్లి కొనుగోలు నిలిపి వేస్తున్నట్లు ఇప్పటికే మార్కెట్‌లో ప్రకటించారు. రైతులకు ఇస్తామన్న పరిహారంపై విధివిధానాలు ప్రకటించకుండానే, మార్కెట్లలో ఉల్లి కొనుగోళ్లు నిలిపి వేస్తామని ప్రకటించడం దుర్మార్గం. నిన్న కర్నూలు మార్కెట్ యార్డులో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసిన నేరుగా వినియోగదారులకు విక్రయించాలన్న అధికారుల ప్రయత్నం కూడా ఫలించలేదు. ఇలాంటి సమయంలో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కనీసం ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి వారి నుంచి పంట కొనుగోళ్లు చేయకపోవడం దారుణం. ఉల్లికి గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి%-% అని డాక్టర్ ఆదిమూలపు సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

# కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏఐటీయూసీ ధర్నా




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కొడుమూరు పట్టణంలో స్థానిక కోట్ల విజయభాస్కర్ రెడ్డి సర్కిల్ దగ్గర లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని కేంద్ర కార్మిక సంఘాల జాతీయ సమితి పిలుపుమేరకు సోమవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆటో యూనియన్ నాయకులు మధు అధ్యక్షత వహించారు. ఎఐటియుసి నాయకులు చిన్న రాముడు, సిపిఐ మండల కార్యదర్శి రాజు, పట్టణ కార్యదర్శి శేషు కుమార్, చేనేత కార్మిక సంఘం నాయకులు మాధవ స్వామి, సిపిఎం సీనియర్ నాయకులు గఫుర్ మియ్యా, సీఐటీయూ నాయకులు ఈరన్న లు హాజరుయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాల్ల రాసేందుకు తీసుకువచ్చినటువంటి లేబర్ కోడ్ లను దేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గానికి గొడ్డలి పెట్టు లాంటివని,కార్మికుల లేబర్ కోడ్ లు రద్దయేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గడ్డం నాగరాజు, మద్దిలేటి, హమాలీ సంఘం నాయకులు శంకర్, దాము, మణి, సుంకన్న, నాగేష్ ఆటో యూనియన్ నాయకులు రామాంజనేయులు,నాగరాజు, ఖాజా, రాజేష్, గిరి, లక్ష్మన్న, చలపతి, శేషు,చేనేత కార్మిక సంఘం నాయకులు భాష, ఎపి రైతు సంఘం నాయకులు గొల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు సామాజిక ఆరోగ్యకేంద్రంలో మహిళలకు మెగా వైద్య శిబిరం



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో దేశ వ్యాప్తంగా అమలవుతున్న స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కోడుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 24 వ తేదీన మహిళలకు మెగా వైద్య శిబిరం నిర్వహించ బడుతుందని వైద్యాధికారి డా. బి. నాగరాజు తెలిపారు . వైద్య శిబిరం నందు మహిళలకు అన్నీ రకాల వైద్య పరీక్షలు, వైద్య సేవలు లభిస్తాయి. మెగా రక్తదాన శిబిరం కూడా కలదు, కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి కోడుమూరు పరిసర ప్రాంత ప్రజలు అందరు హాజరయ్యి రక్తదానం చేయగలరని ఈ సందర్భంగా వెల్లడించారు

# కోడుమూరు నందు ముస్లింల స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మించాలని కేడీసీసీబీ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డికి వినతి



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని ముస్లిం సోదరులు మరియు కోడుమూరు టిడిపి నాయకులు జిడిపి చైర్మన్ కే యీ మల్లికార్జున గౌడ్ మరియు కోడుమూరు టిడిపి పట్టణ అధ్యక్షులు గంగాధర్ నాయుడు ముస్లిం నాయకులు కోడుమూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు కే డి సి సి చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డిని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి కోడుమూరు పట్టణంలోని ముస్లింల స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ అంచనా పత్రాన్ని అలాగే వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రహరీ గోడకు అయ్యే అంచనా పత్రాన్ని స్వీకరించి సంబంధించిన అధికారులకు తెలిపి ప్రహరీ గోడకు ఖర్చు అయ్యే మొత్తం మంజూరయ్యే విధంగా కృషి చేస్తానని వారికి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు స్థానిక ముస్లింలు తదితరులు పాల్గొన్నారు

# ఫ్లైట్ టికెట్స్ చీప్‌లో బుక్ చేసుకోవాలంటే..




మన గళం : నిముషం వ్యవధిలోనే ఫ్లైట్ ఛార్జీలు మారిపోతుంటాయి. అందుకే వెబ్‌సైట్స్, బుకింగ్ ప్లాట్‌ఫామ్స్, టైమింగ్స్ వంటి కొన్ని ట్రిక్స్ సాయంతో ఫ్లైట్ టికెట్స్‌ను వీలైనంత తక్కువ ధరలకు పొందేందుకు ట్రై చేయాలి.

డిమాండ్ లేని రోజుల్లో

ఫ్లైట్ జర్నీని డిమాండ్ లేని రోజుల్లో ప్లాన్ చేసుకోవాలి. డిమాండ్‌ను బట్టి ఫ్లైట్ టికెట్ ధరలు మారతాయి. డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు ధరలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి పండుగలు, వీకెండ్స్ కాకుండా మిగిలిన రోజుల్లో ప్రయాణాన్ని పెట్టుకోవాలి. సాధారణంగా మంగళ, బుధ వారాల్లో ఫ్లైట్ ఛార్జీలు తక్కువ. అలాగే దగ్గర్లో పండుగలు, పబ్లిక్ హాలిడేస్ లేనప్పుడు టికెట్ రేట్లు తక్కువ ఉంటాయి. 'గూగుల్ ఫ్లైట్స్' ప్లాట్‌ఫామ్ ద్వారా ఫ్లైట్ టికెట్ ఛార్జీలను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయొచ్చు. ఏ రోజుల్లో జర్నీ చేయాలనుకుంటున్నారో డేట్స్, రూట్ డిటెయిల్స్ యాడ్ చేసి అలర్ట్స్ పెట్టుకుంటే ఫ్లైట్ ఛార్జీలు తగ్గినప్పుడు ఆటోమెటిక్ అలర్ట్స్ వస్తాయి. దీన్ని బట్టి తక్కువ రేటు ఉన్నప్పుడు వెంటనే టికెట్స్ బుక్ చేసుకునే వీలుంటుంది. 'స్కైస్కానర్' అనే ప్లాట్‌ఫామ్ లో ఫ్లైట్ టికెట్ ఏ వెబ్‌సైట్‌లో తక్కువ ఛార్జీ ఉందో తెలుసుకోవచ్చు. ఆయా ఫ్లైట్ సర్వీసులు అందిస్తున్న అతి తక్కువ ధరలను ట్రాక్ చేయొచ్చు. వేర్వేరు వెబ్‌సైట్స్, ఎయిర్‌లైన్స్ వారీగా ఫ్లైట్ ఛార్జీలు తెలుసుకోవచ్చు. తరచుగా ఫ్లైట్ జర్నీలు చేసేవారికి ఈ ప్లాట్ ఫామ్ చాలా యూజ్ ఫుల్ గా ఉంటుంది. మొబైల్‌లో తరచుగా ఫ్లైట్స్ సెర్చ్ చేస్తున్న విషయాన్ని గూగుల్ పసిగట్టి ఆ సమాచారాన్ని బుకింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు అందజేస్తుంది. దాంతో బుకింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో ఆటోమెటిక్‌గా రేట్లు పెరుగుతుంటాయి. అందుకే బ్రౌజర్‌లో 'ఇన్‌కాగ్నిటో' మోడ్ ఆన్ చేసి ఫ్లైట్స్ సెర్చ్ చేస్తే.. మీ సెర్చింగ్ యాక్టివిటీ ట్రాక్ అవ్వకుండా ఉంటుంది. ఇకపోతే.. రెగ్యులర్ ఫ్లైట్ సర్వీసులతో పోలిస్తే నాన్‌స్టాప్ సర్వీసుల ధరలు తక్కువగా ఉంటాయి. అలాగే అర్ధరాత్రిళ్లు బుక్ చేయడం ద్వారా వీలైనంత తక్కువ ధరలకు టికెట్స్ బుక్ చేసుకునే వీలుంటుంది. ఇలాంటి సింపుల్ ట్రిక్స్ ఫాలో అవ్వడం ద్వరా రెగ్యులర్ గా కనిపించే రేట్ల కంటే తక్కువ రేటుతో ఫ్లైట్ టికెట్స్ ను బుక్ చేసుకోవచ్చు.

# కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ పెస్టిసైడ్స్ దుకాణాల తనిఖీ



మన గళం కోడుమూరు: కోడుమూరు మండల కేంద్రం లోని బాబా సీడ్స్, లక్ష్మీ నరసింహ స్వామి ట్రేడర్స్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకి తప్పనిసరిగా నాణ్యమైన పురుగు మందులను మాత్రమే విక్రయించాలి కాలం చెల్లినటువంటి మందులను విక్రయించరాదనీ, దుకాణంలో ఉంచరాదని, పురుగు మందులు విక్రయించేటప్పుడు రైతు సంతకం తప్పనిసరి తీసుకోవాలి వారికి బిల్లు ఇవ్వాలని, రైతులు అడిగినటువంటి పురుగు మందులు మాత్రమే ఇవ్వాలి అనవసరమైనవి ఇవ్వకూడదని, రైతుకు మందులు ఇచ్చిన తర్వాత దాని యొక్క తీవ్రత గురించి తెలిపి వారు స్ప్రే చేసుకునేటప్పుడు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను తెలుపగలరని ఈ సందర్భంగా పెస్టిసైడ్స్ దుకాణ దారులకు తగు సూచనలు అందించారు

# ట్రంప్ నిర్ణయంతో ఐటీ షేర్లు కుదేల్.. సూచీలకు భారీ నష్టాలు..




హెచ్1బీ వీసాల ఫీజును అమాంతంగా పెంచేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఐటీ సెక్టార్‌పై తీవ్ర ప్రభావం చూపనుందనే అంచనాలతో దేశీయ సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. ఐటీ రంగంలో అమ్మకాలు వెల్లువెత్తడంతో స్టాక్ మార్కెట్లు రోజంతా నష్టాల్లోనే కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లు సానుకూలంగానే చలించినప్పటికీ ఐటీ స్టాక్స్ వెనక్కి లాగడంతో దేశీయ సూచీలు నష్టాలను చవిచూశాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతోనే రోజును ముగించాయి.గత శుక్రవారం ముగింపు (82, 626)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 500 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఏ దశలోనూ కోలుకోలేదు. సోమవారం సెన్సెక్స్ 81, 997 - 82, 583 శ్రేణి మధ్యలో కదలాడింది. చివరకు సెన్సెక్స్ 466 పాయింట్ల నష్టంతో 82, 159 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 124 పాయింట్ల నష్టంతో 25, 202 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ఎనర్జీ, హడ్కో, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎన్‌బీసీసీ షేర్లు లాభాలను ఆర్జించాయి. ఎంఫసిస్, ఎల్ అండ్ టీ మైండ్ ట్రీ, కోఫోర్జ్ లిమిటెడ్, పెర్సిస్టెంట్, సయింట్ షేర్లు నష్టాల బాటలో నడిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 394 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 174 పాయింట్లు దిగజారింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.31గా ఉంది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలి

**– సిఐటియు నేతల డిమాండ్**




మన గళం,నంద్యాల వైద్యం : అమెరికాలోని చికాగో నగరంలో లక్షలాది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయి పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పది విధానాన్ని ప్రపంచమంతా అమలు చేస్తుంటే మన దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ కార్మికుల శ్రమను దోచుకునేందుకు 10 నుండి 13 గంటల పాటు పనిచేయాలని నిబంధన పెట్టడం సరైనది కాదని,మన రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరొక అడుగు ముందుకెళ్లి కేబినెట్లో నిర్ణయం చేయడం చాలా దుర్మార్గమని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కే ధనలక్ష్మి అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి సిఐటి పట్టణ అధ్యక్షులు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, సిఐటియు పట్టణ కార్యదర్శి మహమ్మద్ గౌస్,జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు వీరితోపాటు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాళ్లు రమణకుమారి,నాగమణి, శివమ్మ,షమీమ్, నాయకులు జైలాన్, సుబ్బారావు లతోపాటు 100 మంది కార్మికులు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె. ధనలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోడీ ప్రభుత్వానికి సాగిలపడి అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రాలే అమలు చేయని విధంగా మన రాష్ట్రంలో 13 గంటల పాటు పనిచేయాలని అటువంటి నిర్ణయాన్ని కేపినట్లు తీసుకురావడం చాలా దుర్మార్గమని మహిళలకు రక్షణ దేశంలోనే కరువైంది అటువంటి తరుణంలో మహిళలు కూడా రాత్రి వేళల్లో పనిచేయవచ్చు అనే నిబంధన తీసుకురావడం చాలా దుర్మార్గమని కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయకుండా చాకిరి చేయించుకోవడంలో పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలను చేయడం కార్మికులకు కనీస వేతనాల గురించి మాట్లాడకపోవడం చాలా దుర్మార్గమని దట్ ఇస్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను అమలు చేయకుండా నాలుగు లేబర్ కోర్టులుగా ఫిటింగ్ చేసి కార్మికులను మాయా బానిసలుగా చేసే విధానాలను అమలు చేయడం దుర్మార్గమని దేశవ్యాప్తంగా కార్మిక చట్టాలను అమలు చేయాలని నాలుగు లేబర్ కోర్లను రద్దు చేయాలని కోట్లాదిమంది కార్మికులు సమ్మెలో పాల్గొన్న ప్రభుత్వంలో చలనం లేదని ఇప్పటికైనా ఇటువంటి విధానాలను మానుకోకపోతే కార్మికులంతా ఏకమై బిజెపి ప్రభుత్వానికి,రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వానికి సింగల్ డిజిట్ కే పరిమితం అవ్వక తప్పదని హెచ్చరించారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు పట్టణ కార్యదర్శి రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చేముందు కార్మికులకు కనీస వేతనాల ను ఇచ్చేందుకు కృషి చేస్తామని ప్రతి ఒక్క కార్మికుడి జీవితంలో వెలుగులు నింపే ఎలా ప్రభుత్వ పాలన అందిస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు మోడీ ప్రభుత్వానికి సాగిలపడి 64 కార్మిక చట్టాలను అమలు చేయకుండా నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేయకుండా ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయకుండా ఎనిమిది నుంచి 13 గంటల పాటు పని చేయాలని నిబంధనలను తీసుకురావడం చాలా దుర్మార్గమని ముఖ్యంగా మహిళలకు రక్షణ కరువైన తరుణంలో ఈ విధమైనటువంటి నిర్ణయం సరైంది కాదని, ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకుంటే గతంలో జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా పాలన అందించి 11 సీట్లకే పరిమితమైనదో రాబోయే కాలంలో చంద్రబాబు నాయుడు కు 10 సీట్లు కూడా రాకుండా సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యేలా కార్మిక వర్గాన్ని పోరాటాల్లోకి తీసుకువస్తామన్నారు.

# ప్రాజెక్టుల కోసం అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలు సమర్పించండి

**– జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి**




మన గళం,నంద్యాల కలెక్టరేట్ : జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశ్రామిక ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాలు, రోడ్లు%-%భవనాల నిర్మాణం వంటి పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియకు సంబంధించి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో అర్జీల స్వీకరణ అనంతరం నిర్వహించిన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ భూసేకరణకు సంబంధించి ప్రతి ప్రాజెక్టుకు ఎంత భూమి అవసరమవుతుందో సంబంధిత శాఖలు స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు. ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూముల వివరాలను సిద్ధం చేయడంలో ఆలస్యం జరిగితే సంబంధిత శాఖలపై బాధ్యత ఉంటుందన్నరు. భూసేకరణకు సంబంధించి పబ్లిక్ హెల్త్ శాఖకు ఆళ్లగడ్డ, నందికొట్కూర్లలో ఎస్టిపిసి ప్రాజెక్టు యుఐడిఎఫ్ స్కీం కింద రెండెకరాలు, టిడ్కో గృహాలకు పట్టణ ప్రాంతాలలో వంద ఎకరాలు, బనగానపల్లెలో ఎంజెపి స్కూల్, ఆళ్లగడ్డ పట్టణంలో బాలుర వసతి గృహానికి 50 సెంట్లు, బాలికల వసతి గృహానికి 50 సెంట్లు, నంద్యాల పట్టణంలోని బీసీ భవన్‌కు 50 సెంట్లు, డోన్, బనగానపల్లె, కోవెలకుంట్ల, శ్రీశైలంలోని ఆరు సంక్షేమ వసతి గృహాలకు ఒక్కొక్కటికి 50 సెంట్లు చొప్పున, ఖజానా శాఖకు ఆర్థిక సమీకృత భవనానికి 50 సెంట్లు, అవుట్డోర్ స్టేడియానికి 15 ఎకరాలు, నియోజకవర్గాలలో పశువుల వసతి గృహాలకు అవసరమైన భూములు, ఆళ్లగడ్డలో వంద పడకల ఆసుపత్రికి రెండు ఎకరాలు, డోన్‌లో వంద పడకల ఆసుపత్రికి మరో రెండు ఎకరాలు, పిన్నాపురం, యు.బల్లవరం, బిల్లేలాపురం, కానాల స్కూళ్లకు ఒక్కో స్కూలుకు 5 ఎకరాలు చొప్పున, రెసిడెన్షియల్ హాస్టళ్లకు అల్లూరులో పది ఎకరాలు అవసరమని సంబంధిత శాఖలు సూచించిన నేపథ్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు భూకేటాయింపు రిక్విజిషన్ అనెక్సర్-11 రూపంలో సంబంధిత శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీల ద్వారా ప్రతిపాదనలు రావాలని ఆమె ఆదేశించారు. భూముల ఫీజిబిలిటీని బట్టి ఆర్డీవోలు, తహసీల్దార్లు తనిఖీలు నిర్వహించి 26 డాక్యుమెంట్లతో కూడిన నివేదికను సమర్పిస్తే ప్రతిపాదనలు ల్యాండ్ మేనేజ్మెంట్ అథారిటీకి పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం క్యాబినెట్ ఆమోదం, జీఓ వెలువడిన తరువాత భూములను సంబంధిత శాఖలకు కేటాయిస్తామని వివరించారు. పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ వంటి ప్రాధాన్యత ప్రాజెక్టులకు అడ్వాన్స్ పొజిషన్ ఇస్తామని, జీఓ వెలువడిన తర్వాతే సంబంధిత భూములను స్వాధీనం చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర- 20047 లో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి

**– జిల్లా కలెక్టర్ జి.రాజకుమారిగణియా**



మన గళం,నంద్యాల టౌన్ : స్వర్ణాంధ్ర -2047 లో భాగంగా నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ పై వివిధ శాఖల అధికారులు, యంగ్ ప్రొఫెషన్స్ జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బందితో జిల్లా కలెక్టర్ ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... నంద్యాల జిల్లాలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలిపేందుకు అధికారులు యంగ్ ప్రొఫెషనర్స్ తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో ముఖ్యంగా అగ్రికల్చర్, హార్టికల్చర్, టూరిజం తదితర రంగాలలో ఉన్న వనరుల సద్వినియోగం చేసుకొని జిడిపి పెరిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇండస్ట్రీస్ సెక్టార్ లో మన జిల్లా మొదటి స్థానంలో నిలవాలంటే నియోజకవర్గంలోని ప్రతి మండలంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఆ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు యాక్షన్ ఫ్యాన్ తయారు చేయాలన్నారు. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్, జిల్లా విజన్ ప్లాన్ యూనిట్ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో 7 విజన్ ప్లాన్ యూనిట్లు ఉంటాయన్నారు. ఇందులో నియోజకవర్గానికి ఒక నోడల్ ఆఫీసర్, ఒక యంగ్ ప్రొఫెషనర్ ఐదు మంది గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ఉంటారన్నారు. వీరందరూ సమన్వయంతో పనిచేసి భవిష్యత్తులో నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేసి జిల్లాను అని రంగాలలో మొదటి స్థానంలో నిలిపేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా విజన్ ప్లాన్ యూనిట్ నోడల్ ఆఫీసర్లు నియోజకవర్గ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ, డిఆర్ డి ఏపిడి, యంగ్ ప్రొఫెషన్స్, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కార్మిక నేత వర్ధంతి




మన గళం,ఎమ్మిగనూరు : విప్లవోద్యమ కార్మిక నేత, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కె.తిక్కన్న మూడవ వర్ధంతి సభను ,సోమవారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఐ. ఎఫ్.టి.యు కార్యాలయంలో విప్లవకారుల మధ్యన ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ తిక్కన్న వర్ధంతి కార్యక్రమానికి ఐ. ఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు ఎస్.బాలరాజు అధ్యక్షత వహించారు.ముందుగా ఆయన చిత్రపటానికి విప్లవ శ్రేణులు పూలమాల వేసి నివాళులర్పించారు .కామ్రేడ్ తిక్కన్న మూడవ వర్ధంతి సందర్భంగా సిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ కామ్రేడ్ తిక్కన్న జీవితం విప్లవోద్యమానికే అంకితమయ్యాడని ,తన చివరి శ్వాస వరకు విప్లవ పార్టీలో కొనసాగాడని అన్నారు .తన చిన్నతనం నుండే ఏటీర్ ఆయిల్ మిల్లులో తన కార్మిక పోరాటం మొదలు పెట్టాడని ,ఆదోనిలో అశేష కార్మిక వర్గాన్ని కూడగట్టుకొని కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు.కామ్రేడ్ తిక్కన్న 2022 సెప్టెంబర్ 22వ తేదీన అర్ధరాత్రి అనారోగ్యంతో ఆదోనిలో మరణించారని తెలిపారు. ఆయన మరణం కర్నూలు జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా విప్లవ పోరాటాలకు తీవ్రమైన నష్టం అని అన్నారు. కే .తిక్కన్న ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పని చేశారని తెలిపారు. ఆయన మరణం పీడత ప్రజా ఉద్యమాలకు తీరని నష్టం అన్నారు .జిల్లాలో ప్రజల కోసం కార్మికుల కోసం రైతాంగ విద్యార్థి ఉద్యమాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. నేడు మోడీ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో 64 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసిందన్నారు. రాష్ట్ర విభజన హామీలు అమలు జరగకపోయినా ఆంధ్రకు అన్ని విధాల అన్యాయం జరుగుతున్న వీరికి పట్టింపు లేదని తెలిపారు. మరోపక్క ప్రగతిశీల శక్తులను, మేధావులపై ,రచయితలపై ఉపా, దేశద్రోహం లాంటి చట్టాలను అమలు చేస్తూ తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసే క్రమంలో తిక్కన్న మరణం ప్రజానీకానికి తీవ్రమైన నష్టంగా వారు భావించారు. కార్మిక వర్గ విముక్తి కోసం పోరాడటమే కామ్రేడ్ తిక్కన్న కు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు నాయకులు బాబు, ఎల్లప్ప, గిడ్డయ్య, జాన్, ఏ ఐకే ఎం ఎస్ నాయకులు నరసింహులు, శ్రీనివాసులు, ఉరుకుందు, పి.వై.ఎల్ నాయకులు ఎస్. రాజు, మెహబూబ్, ఆదామ్ తదితరులు పాల్గొన్నారు.

# అండమాన్ సముద్రంలో చమురు నిక్షేపాలు



మన గళం, న్యూఢిల్లీ: చమురు దిగుమతుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం దేశంలోనే చమురు, గ్యాస్ ఉత్పత్తి పెంచేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ప్రభుత్వ రంగంలోని ఓఎన్‌జీసీ, ఆయిల్ ఇండియా లిమిటెడ్ (ఓఐఎల్).. తొలి దశలో అండమాన్, నికోబార్ ద్వీపాల్లోని లోతట్టు సముద్ర జలా లు సహా మహానది, సౌరాష్ట్ర, బెంగాల్ బేసిన్స్‌లో చమురు, సహజ వాయువు నిక్షేపాల కోసం వచ్చే ఏడాది కొన్ని కొత్త బావులు తవ్వబోతున్నాయి. కాగా అండమాన్‌కు దగ్గరలో ఉన్న మయన్మార్, ఇండోనేషియా సముద్ర జలాల్లో ఇప్పటికే పెద్దమొత్తంలో చమురు, గ్యాస్ నిక్షేపాలు బయటపడ్డాయి. అండమాన్ సముద్ర జలాల్లోని భూప్రాంతం కూడా మయన్మార్, ఇండోనేషియా సముద్ర భూతలాన్ని పోలి ఉంటుంది. దీంతో మన ప్రాంతంలో నూ భారీగా చమురు, గ్యాస్ నిక్షేపాలు బయటపడే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. మరోవైపు ఈ ప్రాంతాల్లో చమురు అన్వేషణ కోసం రూ.3,200 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతినిచ్చిందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అండమాన్‌లో 37.1 కోట్ల టన్నుల నిక్షేపాలు: అండమాన్ ప్రాంతంలో భారత ఇంధన ముఖ చిత్రాన్నే మార్చివేసే భారీ చమురు, గ్యాస్ నిక్షేపాలు ఉన్నట్టు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇటీవల ప్రకటించారు. ఈ నిక్షేపాలు 31.7 కోట్ల టన్నుల వరకు ఉంటాయని ఇప్పటికే అంచనాలు వినిపిస్తున్నాయి. ఇది గత ఏడాది మన దేశం దిగుమతి చేసుకున్న 24.24 కోట్ల టన్నుల కంటే ఇది 7.46 కోట్ల టన్నులు ఎక్కువ. చమురు, గ్యాస్ అన్వేషణకు వీలుగా 2022లో కేంద్ర ప్రభుత్వం అండమాన్ సముద్ర ప్రాంతంలోని దాదాపు 10 లక్షల చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని స్వేచ్ఛా మండలంగా ప్రకటించింది. బీపీ భాగస్వామ్యం: అండమాన్ సముద్ర జలాల్లో ఎక్కడ బావులు తవ్వాలి? వాటి ఫలితాల అన్వేషణలో బ్రిటిష్ పెట్రోలియం (బీపీ).. ఓఎన్‌జీసీ, ఆయిల్ ఇండియాలకు సహకరిస్తుంది. ఈ పరీక్షా ఫలితాల ఆధారంగా ఈ ప్రాంతంలో చమురు, గ్యాస్ ఉత్పత్తి హక్కులు ఏ కంపెనీకి ఇవ్వాలనే విషయాన్ని ప్రభుత్వం నిర్ణయిస్తుంది. పరీక్షా ఫలితాలు ఆశాజనకంగా ఉంటే, అందులో బీపీ కంపెనీ కూడా వాటాదారుగా చేరే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే పర్యావరణ అనుమతులు, భారీ ఖర్చులు ఇందుకు ప్రతిబంధకంగా మారే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**– కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**
**– ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 65 ఫిర్యాదులు.**
**– ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని ఆదేశం**



మన గళం,కర్నూలు క్రైం : కర్నూలు కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని :**

1)మెడికల్ ఎజెన్సీ లో పని చేస్తున్నాను. ట్రైన్ లో వెళ్తుంటే బిసి వేల్ఫేర్ సాంఘిక సంక్షే శాఖ అధికారులతో నాకు పరిచయాలు ఉన్నాయని చెప్పి నమ్మించి , ఎదైనా బిసి గురుకుల కళాశాలలో క్లర్క్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలుకు చెందిన సుధాకర్ రూ. 2 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, దేవనగర్ కు చెందిన ఎమ్. కృష్ణుడు ఫిర్యాదు చేశారు.

2)మా బాబు కి ఒక స్కూల్ లో కాలం చెల్లిన పుస్తకాలు ఇవ్వడంతో కర్నూలు కలెక్టరేట్ లో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఆ స్కూల్ కరెస్పాండెంట్ భర్త స్కూల్ కు వెళ్ళిన నా కుమారుడుని కొట్టాడని వారి పై చర్యలు తీసుకోని న్యాయం చేయాలని కర్నూలు, దిన్నెదేవరపాడు గ్రామానికి చెందిన రవితేజ ఫిర్యాదు చేశారు.

3) పోతి రెడ్డి అనే వ్యక్తి కాల్ మనీ పేరుతో అధిక వడ్డీలతో నా భర్త రఘుపతి రెడ్డి ని ఇబ్బందులకు గురి చేశాడు. అప్పుల భాదలు భరించలేక నా భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంకా ఆస్తులు రాసి ఇవ్వాలంటూ మరల మా కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు తాలుకా , పసుపుల గ్రామం కు చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు.

4)స్నేహితుల ద్వారా పరిచయమైన విజేత సౌధాయ్ అనే మహిళ హైదరాబాద్ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 1 లక్ష 85 వేలు ఆన్ లైన్ పేమెంట్ చేయించుకుని మోసం చేసిందని జోహారాపురం , ఇందిరమ్మ కాలనీకి చెందిన జాదవ్ మనీ భాగ్య తేజ ఫిర్యాదు చేశారు.

5) కర్నూలు, బాలజీనాగర్ లో ఉండే రామకృష్ణయాదవ్ నా యొక్క రెండు ప్లాట్ ల ను ఆక్రమించుకుని షెడ్లు వేసి గుంటూరుకు చెందిన వ్యక్తి కి అద్దెకి ఇచ్చాడని న్యాయం చేయాలని కర్నూలు బాలజీ నగర్ కు చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు.

6) ఆదోని , బార్ పేట కు చెందిన సోనీ అనే మహిళ పొదుపు లక్ష్మీ గ్రూప్ ల నుండి రూ. 70 లక్షలు తీసుకోని మోసం చేసి పరారీలో ఉన్నదని, అంబికా, రఫియా, సౌమ్య, వనీత, బందేనవాజ్, జగదీప్ తదితర పొదుపు గ్రూపులలోని మొత్తం డబ్బులు సోనీ తీసుకొని వెళ్ళి పోయిందని వాటిని ఇప్పించి న్యాయం చేయాలని ఆదోని, పింజరిగేరికి చెందిన పొదుపు గ్రూపుల మహిళలు సంధ్యకుమారి, మస్తాన్ బి, రంజాన్బీ, మెహరున్ బీలు ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐ లు పాల్గొన్నారు.

# పెండింగ్ జీతాలు ఇప్పించాలి




మన గళం,కర్నూలు కార్పోరేషన్ : కర్నూలు నగరంలో పనిచేసే స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ డ్రైవర్ల ఆకలి బాధలను అర్థం చేసుకొని 4 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించండి.సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయరామాంజనేయులు డిమాండ్ చేశారు.

సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ డ్రైవర్ల 4 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించాలని కోరుతూ సిఐటియు నగరఉపాధ్యక్షులు కుమార్ అధ్యక్షతన కర్నూలు మునిసిపల్ వారి లయన్ క్లబ్ లో జరిగే సమస్యల పరిష్కార వేదికలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, క్లాప్ డ్రైవర్ల పెండింగ్ జీతాలు విషయం మాట్లాడుతూ సిఐటియు నగర ప్రధానకార్యదర్శి విజయరామాంజనేయులు మాట్లాడుతూ కర్నూలు నగర పరిధిలో పనిచేసే క్లాప్ డ్రైవర్లకు 4 నెలలుగా పెండింగ్లో జీతాలు ఉండటం వలన కార్మికుల కుటుంబాల గడవక చాలా అవస్థలు పడుతున్నారని తెలిపారు, కర్నూలు నగరంలో ఉండే 52 వార్డులు చెత్త లేని నగరంగా పరిశుభ్రంగా ఉన్నాయంటే క్లాప్ డ్రైవర్ల కష్ట ఫలితమేనని గుర్తు చేశారు,గత వైసిపి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ పేరుతో ఆటోలకు డ్రైవర్లను రిక్రూట్మెంట్ చేసుకుని అగ్రిమెంట్ ప్రకారం రూ :-18500 జీతం ఈఎస్ఐ, పిఎఫ్, కార్మిక చట్టాల అమలు చేస్తామని చెప్పి ఏజెన్సీలతో కార్మికుల కడుపు కొట్టారని విమర్శించారు, గతంలో కార్మికుల పోరాటం వలన జోక్యం చేసుకొని కమిషనర్ గారు స్టాండింగ్ కమిటీలో కొన్ని జీతాలు మంజూరు చేసి ఇచ్చారని గుర్తు చేశారు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత క్లాప్ డ్రైవర్స్ సమస్యలు పరిష్కరించకపోగా జీతాలు కూడా పెండింగ్ లో ఉంచడం బాధాకరమన్నారు, ఏజెన్సీ వారు క్లాప్ ఆటోల కంతులు కట్టన%శీ%దున బ్యాంకు వారు ఆటోలు తీసుకెళ్లడం వలన కార్మికుల పని పోయి రోడ్డున పడ్డారు, జీతాలు జీతాలు రానందున కుటుంబాలతో పస్తులు ఉంటున్నారని తెలిపారు,ఆ కార్మిక కుటుంబాలకు పోషణ ఎలా జరుగుతుందని ఏమాత్రం ఆలోచన చేయడం లేదని బాధ వ్యక్తం చేశారు,కార్మికులకు తమరు చొరువ తీసుకొని కార్మికుల పెండింగ్ జీతాలు ఇప్పించి,ఈఎస్ఐ,పిఎఫ్,ప్రత్యామ్నాయ ఉపాధిని కల్పించి కార్మికుల పక్షాన నిలవాలని విజ్ఞప్తి చేశారు,లేని పక్షాన కార్మికులకు న్యాయం జరిగేంత వరకు సిఐటియు పోరాటం చేస్తుందని తెలిపారు, కమీషనర్ గారు స్పందించి అధికారులతో మాట్లాడి ఏజెన్సీ తో లెటర్ ఇప్పించి జీతాలు ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్ లందరూ పాల్గొన్నారు.

# ఎకరాకు రూ. 20 వేలు ప్రకటించి రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం

**– ఉల్లి క్వింటాల్ కి రూ. 3 వేలు మద్దతు ధర కల్పించాలి**
**– ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలి**
**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు**



మన గళం,కర్నూలు మార్కెట్ యార్డ్ : ఉల్లి రైతులకు కనీస మద్దతు ధర క్వింటాల్ రూ.3 వేలు కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఉల్లి రైతులను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. ఎకరాకు 20000 ప్రకటించి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచేసిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రకటించినటువంటి హెక్టార్కు రూ 50 వేలు రైతులు పెట్టినటువంటి పెట్టుబడికి కూడా సరిపోవన్నారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.. సోమవారం కర్నూల్లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సందర్శించారు. ఆయనతోపాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి,ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ ,సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ, పి నిర్మల, ఎండి ఆనంద్ బాబు, ఎండి అంజిబాబు, కె.వి నారాయణ ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్ లు ఉన్నారు. ఈ సందర్భంగా వి శ్రీనివాసరావు ఉల్లి రైతులతో మాట్లాడారు .ఉల్లి పంటలు సాగు చేసేందుకు దాదాపుగా లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి ఆర్థిక సాయం ఏ మూలకు సరిపోదని ఆయనకు వివరించారు. ఇప్పుడు మార్కెట్ కు తెచ్చిన ఉల్లిని ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని ప్రకటించడం దుర్మార్గమన్నారు. అక్కడే ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని చంద్రబాబునాయుడు ప్రభుత్వం రైతులను ఆదుకోవడం లేదన్నారు. కర్నూలు జిల్లాలో ఉల్లి, టమోటా, పొగాకు సాగుచేసిన రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ఎన్నికల హామీలు రైతులకు అమలు చేయరా అన్నారు. రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామన్న ప్రకటణ ఎక్కడ ఆచరణకు నోచుకోలేదన్నారు. ఉల్లిని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తామని చెప్పి, ఇప్పుడు హెక్టార్ కు రూ 50 వేలు ఆర్థిక సాయం ప్రకటించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయం వ్యాపారస్తులకు లబ్ధి చేకూర్చే విధంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటా రూ 3 వేలు లాగా మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ రైతులు పండించినటువంటి ఉల్లిని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయాలన్నారు. రాష్ట్రంలోని కోటి మంది రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం కొనుగోలు చేసిన ఉల్లిని అంద చేయాలని డిమాండ్ చేశారు. మేకిన్ ఇండియా పేరుతో నరేంద్ర మోడీ మోసగిస్తున్నారన్నారు. అమెరికా ఆస్ట్రేలియా నుండి పత్తి, డైరీ ఉత్పత్తులు మొక్కజొన్న ఇతర పంటలను ఎలాంటి పన్నులు లేకుండా దిగుమతి చేసుకుంటున్నారన్నారు. మనదేశంలో పండించిన పంట ఉత్పత్తులపై అమెరికాలో అధిక సుంకాలను విధిస్తున్న మోడీ ఏమి అనకపోవడం దుర్మార్గమన్నారు. రైతులను ఆదుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు. అనంతరం మార్కెట్లో ఏర్పాటుచేస్తూ ఏడు సంవత్సరాలుగా నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిన ఏసీ గోడౌన్లను పరిశీలించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గురు శేఖర్, నగేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు సాయి ఉదయ్ రంగప్ప డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాఘవేంద్ర అబ్దుల్లా నాయకులు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శుభాకాంక్షలు



మన గళం,కల్లూరు : దేవి శరన్నవ రాత్రుల ప్రారంభోత్సవ సందర్భంగా కల్లూరు అర్బన్ 20వ వార్డు టెలికాం నగర్ లో దుర్గా మాత విగ్రహానికి వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, నవరాత్రి తొమ్మిది రోజులు ప్రజలందరికీ అపారమైన ఆనందం, శ్రేయస్సు దుర్గామాత ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# కిక్ బాక్సింగ్ లో మెళకువల తో పోటీ పడాలి

**– ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కె.వి.సుబ్బారెడ్డి**





మన గళం, కర్నూల్ స్పోర్ట్స్ : కర్నూలు డాక్టర్స్ కాలనీలోని త్రినాథ్ కిక్ బాక్సింగ్ అకాడమీలో కిక్ బాక్సింగ్ లో ఇండియా కిక్ బాక్సింగ్ లీగ్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా కె వి సుబ్బారెడ్డి సంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి , త్రినాథ్ అకాడమీ ప్రెసిడెంట్ డా .త్రినాథ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల్లో పోటీ తత్వాన్ని పెంపొందించుటకై కిక్ బాక్సింగ్ దోహదపడుతుందన్నారు. ఆటల్లో పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి పథకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర కిక్ బాక్సింగ్ కార్యదర్శి నరేంద్ర ఆచారి , ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# జీఓ నెం.5 ను రద్దు చేయాలి




**–. బలిజ సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్ధన్**

మన గళం,కర్నూలు సిటి : దొమ్మర కులాన్ని జీవో నెంబర్ 5 ద్వారా గిరిబలిజ గా మార్చడాన్ని కర్నూలులో బలిజ కుల సంఘల జేఏసీ నాయకులు వ్యతిరేకించారు. వెంటనే జీవో నెంబర్5 ను రద్దు చేసి గిరి బలిజ నుంచి బలిజ పదాన్ని తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాపు సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి బలిజ సంఘం ఎంతో కృషి చేసిందని అలాంటి బలిజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. వెంటనే జీవో నెంబర్ 5 ను రద్దు చేయకుంటే అమరణ నిరాహార దీక్ష చేస్తానని చందు జనార్ధన్ ప్రకటించారు. బలిజలకు రాజకీయంగా రావాల్సిన నామినేటెడ్ పదవులు వెంటనే ఇవ్వాలని కోరారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310